మనకు లభించే చిన్న అవకాశాలే భవిష్యత్తులో ఉన్నత శిఖరాల్ని చేరుస్తాయి
– బెంజమిన్ ఫ్రాంక్లిన్

# డ్రీమ్ టైమ్స్
తెలుగు దిన పత్రిక
మార్నింగ్ కాఫీ విత్ హాట్ న్యూస్‌తో...! మీ

ఆదివారం 11-10-2026
పేజీలు: 8 వెల: రూ.2/-
సంపుటి:5 సంచిక 310

Published from Kurnool circulated all over Andhra Pradesh and Telangana All District



విలేకరులు కావలెను




తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా డ్రీమ్ టైమ్స్ దినపత్రికలో బ్యూరో, మండలాల రిపోర్టర్ గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిలో ఉత్సాహవంతులైన యువతి ,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును

8500066609


# అట్టుడికిన ఢిల్లీ

**విమానంలోనే సీజేపి వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే, అశుతోష్ రంకా, సౌరవ్ దాస్ అరెస్ట్.**

- సీఈసీ రాజీనామా, ఓటరు జాబితా సవరణ
- ఉపసంహరణకు సీజేపీ ఆందోళన
- జంతర్‌మంతర్ చేరకముందే నేతలు, కార్యకర్తల అరెస్టులు
- ధ్రువ్ రాఠీని గురుగ్రామ్‌లో గృహనిర్బంధం చేసిన పోలీసులు
- మమతా బెనర్జీ, కేజ్రీవాల్ సహా పలువురు ప్రముఖుల అదుపులోకి
- దాదాపు 7 వేల మందిని అరెస్టు చేసినట్లు సమాచారం
- న్యాయవాదులు, జర్నలిస్టులనూ నిర్బంధించారన్న ఆరోపణలు
- సొంత ప్రజలపైనే కేంద్రం యుద్ధం ప్రకటించింది: కాంగ్రెస్
- ఇది అప్రకటిత ఎమర్జెన్సీ.. 24 గంటల్లో విడుదల చేయాలి: వాంగ్చుక్
- ఇది ఫ్లాప్ షో' అంటూ బీజేపీ కామెంట్.

నిరసనకారులు జంతర్ మంతర్ చేరకుండా ఎక్కడికక్కడే అరెస్టు.

న్యూఢిల్లీ: సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీజేపీ చేపట్టిన ఆందోళనతో దేశ రాజధాని అట్టుడికింది. నిరసనకారులు జంతర్‌మంతర్‌కు చేరకముందే పోలీసులు పలుచోట్ల అడ్డుకుని నేతలు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. సుమారు 7 వేల మందిని నిర్బంధించినట్లు వార్తలు వెలువడగా, మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ సహా పలువురు ప్రముఖ నేతలపైనా పోలీసుల చర్యలు చర్చనీయాంశమయ్యాయి. వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టులను కూడా నిర్బంధించారన్న ఆరోపణలు రావడంతో వివాదం మరింత ముదిరింది. ఈ చర్యలను అప్రకటిత అత్యవసర పరిస్థితిగా అభివర్ణించిన సోనమ్ వాంగ్చుక్.. నిర్బంధితులను 24 గంటల్లో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు సీజేపీ ఆదివారం కూడా నిరసనలు కొనసాగిస్తామని ప్రకటించడంతో ఢిల్లీలో ఉద్రిక్తతలు కొనసాగే పరిస్థితి నెలకొంది.

నేడు మరోసారి నిరసనలకు సీజేపీ పిలుపు





03







## 13న అమరావతికి విజయ్

- కృష్ణా జలాల విడుదలపై చర్చించే అవకాశం
- విజయవాడ ఉత్సవ్-2.0లో పాల్గొననున్న తమిళనాడు సీఎం
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోనూ సమావేశం
- చెన్నై తాగునీటి అవసరాలపై ప్రధానంగా చర్చించే అవకాశం
- నదుల అనుసంధానంపైనా చర్చలు జరిగే సూచనలు

**అమరావతి,**

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఈ నెల 13న విజయవాడకు రానున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో ఆయన భేటీ కానున్నారు. ఈ సందర్భంగా చెన్నైకి కృష్ణా జలాల సరఫరా, నదుల అనుసంధానం వంటి అంశాలు చర్చకు వచ్చే అవకాశముంది. విజయవాడ ఉత్సవ్-2.0లో పాల్గొనేందుకు కూడా విజయ్ సిద్ధమైనట్లు సమాచారం. అయితే ఈ పర్యటనపై అధికారిక ధ్రువీకరణ రావాల్సి ఉంది. చెన్నైకు రావాల్సిన కృష్ణా జలాలపై విజయ్ చంద్రబాబుతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా తమిళనాడుకు అందాల్సిన నీటి వాటా,

-మిగతా 3 లో

# బీసీలపై వైసీపీ పగ

**34 శాతం రిజర్వేషన్‌పై జగన్‌ది ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం: సీఎం**

- నాడు కావాలనే బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా చేశారు
- ఇప్పుడూ తప్పుడు కేసులతో బీసీ కోటాను అడ్డుకున్నారు
- 34 శాతం కన్నా ఎక్కువ సీట్లే ఇచ్చి న్యాయం చేద్దాం: సీఎం

**అమరావతి,**

బీసీలకు 34 శాతం రిజర్వేషన్‌పై వైసీపీ నేత జగన్ ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం చూపారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుకు వ్యతిరేకంగా వైసీపీ కోర్టులో పిటిషన్లు వేయకుండా ఉంటే 34 శాతం రిజర్వేషన్లు సజావుగా అమలయ్యేవని తెలిపారు. శనివారం ప్రత్యేక క్యాబినెట్ భేటీలో బీసీ రిజర్వేషన్లపై చర్చ జరిగింది. బీసీల పట్ల వైసీపీ వ్యతిరేక వైఖరిని ఈ సందర్భంగా సీఎం ఎత్తిచూపుతూ, మాట్లాడారు. "స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీ, బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించడానికి సుప్రీంకోర్టు మూడు తప్పనిసరి నిబంధనలను ట్రిపుల్ టెస్ట్ పేరుతో విధించింది. అందులో బీసీ జనాభాను నిర్ధారించేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు ఒకటి. స్థానిక సంస్థల వారీగా రిజర్వేషన్ల నిర్ధారణ రెండోది. 50 శాతం పరిమితి పాటించడం మూడోది. జగన్ డెడికేటెడ్ కమిషన్ వేయకుండానే బీసీలకు 34 శాతం రిజర్వేషన్ జీవో ఇచ్చారు. -మిగతా 3 లో





03

## నేను రెడీ.. అఖిలేశ్ రెడీనా?

- అయోధ్య బరిలో అఖిలేశ్‌తో నేరుగా తలపడేందుకు యోగి సవాల్
- అఖిలేశ్ సిద్ధమైతే తానూ సిద్ధమేనని సీఎం ప్రకటన
- రాజ్యసభ సీట్ల కేటాయింపుపై సమాజ్‌వాదీ పార్టీకి యోగి చురకలు
- వెనుకబడిన వర్గాలు, దళితులకు అవకాశమివ్వలేదని విమర్శ
- గత పాలనలో యువతకు ఉద్యోగాలు, రైతులకు భరోసా కరువయ్యాయని ఆరోపణ
- అయోధ్య అభివృద్ధితోపాటు వచ్చే ఎన్నికల్లో 80 శాతం సీట్లు ఎన్డీయేకే వస్తాయని ధీమా



03

## ఎంతమంది పోలీసులనైనా తెచ్చుకోండి.. భయపడం!

- ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ సవాల్
- 10 వేలైనా.. 30 వేలైనా వెనక్కి తగ్గబోమని ప్రకటన
- విద్యార్థులు, నాయకులను అరెస్టు చేసినా పోరాటం ఆగదని స్పష్టీకరణ
- యువత పోరాటాలను కొనసాగించాలని పిలుపు
- రాజ్యాంగంపై దాడి చేస్తున్న వారిని గద్దె దించుతామని వ్యాఖ్య
- ఎక్స్ వేదికగా వీడియో విడుదల చేసిన కాంగ్రెస్ అగ్రనేత

## నేడు భారత్, వెస్టిండీస్ మూడో టీ20

- బ్యాటర్లకు అనుకూలంగా పిచ్.. బౌలర్లకు కఠిన పరీక్ష
- భారీ లక్ష్యాన్ని ఛేదించి జోరుమీదున్న కరీబియన్లు
- ఫామ్‌లోకి వచ్చిన శ్రేయస్, సంజు శాంసన్
- ఫీల్డింగ్‌లో తప్పిదాలు సరిదిద్దుకోవాల్సిన భారత్
- మయాంక్ వేగంపై గంభీర్ ప్రత్యేక సూచనలు

**ఇండోర్**

పరుగుల వేటలో దూసుకుపోతున్న భారత్, వెస్టిండీస్ జట్లు మూడో టీ20కి సిద్ధమయ్యాయి. ఆదివారం ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో జరిగే ఈ పోరులోనూ భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్, చిన్న బౌండరీలు బ్యాటర్లకు కలిసిరానుండటంతో బౌలర్లకు మరోసారి సవాలు ఎదురుకానుంది. రాంచీలో జరిగిన రెండో టీ20లో ఇరు జట్లు

-మిగతా 3 లో



## శ్రీ బైలువీరభద్ర స్వామి విశేష పూజల్లో జిల్లా కలెక్టర్

**శ్రీశైలం**



శ్రీశైల మహాక్షేత్రంలో క్షేత్రపాలకుడైన శ్రీ బైలువీరభద్ర స్వామివారికి నిర్వహించిన విశేష పూజల్లో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, శ్రీశైల దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు, ఈఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు. శ్రీశైల క్షేత్రపాలకుడైన శ్రీ బైలువీరభద్ర స్వామివారికి ప్రతి మంగళవారం, అమావాస్య రోజుల్లో విశేష అర్చనలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా సాగేందుకు ముందుగా మహాగణపతి పూజ నిర్వహించారు. అనంతరం స్వామివారికి పంచామృతాలతో పాటు బిల్వోదకం, కుంకుమోదకం, దరిద్రోదకం, గంగోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో అభిషేకం నిర్వహించారు. అర్చకులు సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజాదికాలను నిర్వహించారు.

## నాకు ఎనిమిది నోబెల్ బహుమతులు రావాల్సింది!

- శాంతి పురస్కారం దక్కకపోవడంపై ట్రంప్ అసంతృప్తి
- నోబెల్ కమిటీ, నార్వేపై అమెరికా అధ్యక్షుడి విమర్శలు
- ఎనిమిది యుద్ధాలు ఆపానంటూ వ్యాఖ్యలు
- భారత్-పాక్ యుద్ధాన్ని నివారించానని వెల్లడి
- నోబెల్ ఎంపికపై తీవ్ర అసహనం
- ఇరాన్, రష్యా-ఉక్రెయిన్ యుద్ధాలపైనా ట్రంప్ వ్యాఖ్యలు



03



## టీడీపీతోనే బీసీలకు సాధికారత

- జగన్ వచ్చాక 24 శాతానికి తగ్గించారు
- బీసీలు 17 వేల పదవులు నష్టపోయారు
- 34 శాతం కంటే ఎక్కువే ఇస్తాం: మంత్రులు

**అమరావతి,**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీనవర్గాలకు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధానలక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టంచేశారు. బీసీల రాజకీయ సాధికారతకు గతంలో ఎన్టీ రామారావు, చంద్రబాబు నాయకత్వాల్లో కీలక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. శనివారం మంత్రిమండలి సమావేశం అనంతరం మంత్రులు డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారథి, ఎస్.సవిత, గుమ్మిడి సంధ్యారాణి, వంగలపూడి

-మిగతా 3లో

# కేజ్రీవాల్, మమతా బెనర్జీ సహా
# పలువురు నేతలు అరెస్ట్!

- -సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని సీజేపీ ఆందోళన
- -జంతర్ మంతర్‌కు వెళ్లేందుకు ప్రయత్నించిన కేజ్రీవాల్ అరెస్ట్
- -ఆప్ నేతలు సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్ కూడా అదుపులోకి
- -మమతా బెనర్జీతో పాటు తృణమూల్ ఎంపీలను పట్టుకున్న పోలీసులు
- -దీపాంకర్ భట్టాచార్య, ప్రశాంత్ భూషణ్, యోగేంద్ర యాదవ్ అరెస్ట్
- -ముంబై విమానాశ్రయంలో సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అదుపులోకి
- -ఢిల్లీ ఆకాశవాణి భవన్ వద్ద పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య ఘర్షణ
- -ముందస్తు చర్యలతో దేశ రాజధానిలో ఉద్రిక్త పరిస్థితులు




**న్యూఢిల్లీ, అక్టోబర్ 10( డ్రీమ్ టైమ్స్)**
సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ శనివారం చేపట్టిన ఆందోళన నేపథ్యంలో ఢిల్లీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిరసనల సందర్భంగా ఎలాంటి ఘర్షణలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఢిల్లీతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ పలువురు ప్రముఖ రాజకీయ నేతలు, ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం రాత్రి నుంచి అరెస్టుల పరంపర కొనసాగుతోంది. శనివారం జంతర్ మంతర్ వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించిన ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆయనతో పాటు ఆప్ కీలక నేతలు సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్, దుర్గేష్ పాఠక్ తదితరులను కూడా అదుపులోకి తీసుకున్నారు. నిరసనలో పాల్గొనేందుకు ప్రయత్నించిన నేతలను పోలీసులు అడ్డుకోవడంతో ఢిల్లీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో పాటు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు డెరెక్ ఓబ్రియెన్, ప్రతిమా మండల్, దోలా సేన్‌లను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఐఎన్ఏ మార్కెట్ సమీపంలో ఏఐఎస్ఏ అధ్యక్షురాలు నేహా బోరా, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, న్యాయవాది ప్రశాంత్ భూషణ్, యోగేంద్ర యాదవ్‌లను అరెస్టు చేశారు. మరోవైపు ముంబై విమానాశ్రయంలో సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఎక్కడ ఉన్నారనే విషయంపై స్పష్టత లేదని సమాచారం. సీజేపీ కీలక నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఢిల్లీలోని ఆకాశవాణి భవన్ సమీపంలో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఇద్దరు పోలీసులకు గాయాలైనట్లు సమాచారం. ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలను ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకుంటుండటంతో దేశ రాజధానిలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి.

# ఎమర్జెన్సీ కాదు.. ఇది ఎమర్ జెన్ జీ..

### ఢిల్లీలో పోలీసుల దిగ్బంధనంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 10( డ్రీమ్ టైమ్స్)**
సీజేపీ ఆందోళన నేపథ్యంలో ఢిల్లీలో పోలీసులు, భద్రతా సిబ్బంది దిగ్బంధనం చేశారు. ఢిల్లీ వ్యాప్తంగా ఎక్కడ చూసినా పోలీసులే కనిపిస్తున్నారు. ఇదే సమయంలో సీజేపీ నేతలు సహా ప్రతిపక్ష నేతల్ని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. లాయర్లను హౌజ్ అరెస్టు చేశారు. ఈ పరిణామాలపై కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ నేత శశి థరూర్ స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా ఎన్నికల సంఘంపై విశ్వసనీయతను పెంచలేరు అంటూ వ్యాఖ్యానించారు.ఢిల్లీలో పరిస్థితి చూస్తుంటే.. ఇది ఎమర్జెన్సీ కాదని.. అప్రకటిత ఎమర్ జెన్ జీలా ఉందని వ్యాఖ్యానించారు. శనివారం శశిథరూర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ప్రభుత్వ తీరుపై విమర్శలు చేశారు. సీజేపీ ఆందోళన చేస్తుందనే ఉద్దేశంతో ఢిల్లీలో ప్రజలను ఇలా ఇబ్బందిపెట్టడం సరికాదని థరూర్ అన్నారు. ఢిల్లీలో భావ ప్రకటనా స్వేచ్ఛను పూర్తిగా తొలగించేశారని విమర్శించారు. ప్రతి 100 మీటర్లకు ఒక చెక్‌పాయింట్, తనిఖీలు, బారికేడ్ల ఏర్పాటు, 22,000 మంది భద్రతా సిబ్బంది మోహరింపు.. ఇవన్నీ ప్రజలు ఎన్నికల సంఘం సమగ్రతను శాంతియుతంగా ప్రశ్నించకుండా ఉండేందుకేనని మండిపడ్డారు. ఢిల్లీ రావాల్సిన 250 వరకు రైళ్లు రద్దయ్యాయని, మెట్రో సేవలు ఆగిపోయాయని ప్రస్తావించారు. అదుపులోకి తీసుకున్న వారిని వెంటనే విడుదల చేయాలని శశి థరూర్ డిమాండ్ చేశారు. బారికేడ్లు పెట్టి ప్రజలను అడ్డుకున్నంత మాత్రాన.. ప్రజల్లో ఎన్నికల సంఘం కోల్పోయిన విశ్వసనీయతను తిరిగి తీసుకరాలేరని విమర్శించారు. ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్న చర్యలు అత్యంత సిగ్గుచేటు అని ఆయన అభిప్రాయపడ్డారు.

## నిరసనలో పాల్గొనేందుకు వెళ్తుండగా
# మహాత్మాగాంధీ మునిమనువడు అరెస్ట్..!



**న్యూఢిల్లీ, అక్టోబర్ 10( డ్రీమ్ టైమ్స్)**
జాతిపిత మహాత్మా గాంధీ మునిమనువడు తుషార్ గాంధీ అరెస్టయ్యారు. ముంబై పోలీసులు ఉదయం ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జన్‌తా పార్టీ చేపట్టనున్న నిరసనకు మద్దతుగా ముంబైలోని 'క్రాంతి మైదాన్' కు వెళ్తుండగా గాంధీని అరెస్ట్ చేశారు. 'హమ్ భారత్ కే లోగ్' అధ్యక్షుడిగా ఉన్న తుషార్ గాంధీ.. శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు క్రాంతి మైదాన్‌లో నిరసన చేపట్టాలని శుక్రవారం 'ఎక్స్' వేదికగా పిలుపునిచ్చారు.అయితే ఈ నిరసన కార్యక్రమానికి సంబంధించి గామ్‌దేవి పోలీస్ స్టేషన్‌కు ఎలాంటి దరఖాస్తు అందలేదని, అనుమతి కూడా ఇవ్వలేదని జోనల్ డీసీపీ రాగసుధ తెలిపారు. నిరసనలకు క్రాంతి మైదాన్ అనువైన ప్రదేశం కాదని, అక్కడ ఆందోళనలు నిర్వహించకూడదంటూ హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని పోలీసు అధికారి స్పష్టంచేశారు. ఈ నేపథ్యంలోనే తుషార్ గాంధీని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అక్టోబర్ 2న ముంబైలోని శివాజీ పార్క్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలోనూ ఆయన వేదికపై కనిపించారు. మరోవైపు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ, 'ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్' చేపట్టనున్న నిరసన నేపథ్యంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ఈ సంస్థలు ఆందోళనకు పిలుపునిచ్చాయి. నిరసనల నేపథ్యంలో దేశ రాజధానిలో 20 వేల మందికి పైగా పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలను మోహరించారు. శుక్రవారం రాత్రి నుంచి ఢిల్లీ మెట్రోలోని 45 స్టేషన్ల ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలను మూసివేశారు.

## మైనర్ అమ్మాయిల లైంగిక వేధింపులు..
# ఫ్రాన్స్‌లో భారతీయుడికి 20 ఏళ్ల జైలుశిక్ష



**న్యూఢిల్లీ, అక్టోబర్ 10( డ్రీమ్ టైమ్స్)**
ఫ్రాన్స్‌లో 29 ఏళ్ల భారతీయ వ్యక్తి రోహన్ రాణే కు 20 ఏళ్ల జైలుశిక్ష విధించింది పారిస్ కోర్టు. మైనర్ అమ్మాయిలను వేధించి, వాళ్ల వీడియోలను ఆన్‌లైన్‌లో పోస్టు చేస్తున్న కేసులో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. కొన్ని కేసుల్లో ఆ అమ్మాయిలను చిత్రహింస పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. నిందితుడిని నియో నాజీ లవర్‌గా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. పురుషాధిక్య హింసకు పాల్పడినట్లు పేర్కొన్నారు. రాణేకు చెందిన గ్రూపులో ఎక్కువ శాతం అమెరికా అమ్మాయిలు ఉన్నట్లు తెలిసింది. బాధితుల్లో 15 ఏళ్ల లోపువారే ఎక్కువగా ఉన్నారు. అమెరికా, ఇండియా, జర్మనీ, న్యూజిలాండ్ దేశాలకు చెందిన పురుషులతోనూ ఆన్‌లైన్ గ్రూపును నిందితుడు మెయిన్‌టేన్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆరు మంది అమ్మాయిలు అతనిపై ఫిర్యాదు చేశారు. మరో 20 మంది బాధితులను గుర్తించారు.వ్యవస్థీకృత నేరానికి పాల్పడిన రాణే బాధితుల నుంచి డబ్బులు వసూల్ చేసినట్లు కోర్టు పేర్కొన్నది. సీవీఎల్‌టీ గ్రూపు పేరుతో అమ్మాయిలను నిందితుడు ఆకర్షించినట్లు ప్రాసిక్యూటర్లు తెలిపారు. కోవిడ్19 మహమ్మారి వేళ గ్రూపు యాక్టివ్‌గా మారింది. ఫ్రాన్స్‌లో చదువుకునేందుకు రాణే వెళ్లారు. అయితే మానసికంగా కృంగిపోయిన బాధితులను ఆన్‌లైన్‌లో పరిచయం చేసుకుని వారి నుంచి నగ్న చిత్రాలను సేకరించేవాడు. ఒకవేళ తమ డిమాండ్లను అంగీకరించకుంటే, కుటుంబీకులకు, స్నేహితులకు చెబుతామని బెదిరించేవాడు. నల్లజాతి లేదా యూద అమ్మాయిలు బాధితుల్లో ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. లైంగిక వాంఛలు తీర్చడం లేదా కత్తితో శరీరంపై కాట్లు పొడిచే రీతిలో ప్రేరేపించేవాడు. నాజీ స్విస్టిక్ గుర్తును శరీరంపై ముద్రించేలా చేసేవాడు. 2012లో రాణేను ఫ్రాన్స్‌లో తొలిసారి అరెస్టు చేశారు. సీవీఎల్‌టీ గ్రూపు గురించి అమెరికా అధికారులు తొలుత ఫ్రాన్స్‌కు సమాచారం ఇచ్చారు. 12 ఏళ్ల అమ్మాయి శరీరంపై రోహన్ అని రాసి ఉన్న ఫోటోలు అమెరికా పోలీసులకు చిక్కాయి. దీంతో ఆ కేసులో కూపీ లాగారు. బాధితులు, సాక్షులకు బెదిరింపులు రావడంతో కేసును సీరియస్‌గా తీసుకున్నారు. రాణేను అప్పగించాలని ఫ్రాన్స్‌ను అమెరికా కోరింది. బ్రిటన్, కెనడాలో కూడా బాధితులు ఉన్నట్లు తెలుస్తోంది.

## భారత్‌తో కయ్యం.. రష్యాతో నెయ్యం!



**న్యూఢిల్లీ, అక్టోబర్ 10( డ్రీమ్ టైమ్స్)**
భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందంటూ సుంకాల బెదిరింపులకు దిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు అదే రష్యా నుంచి డీజిల్ దిగుమతులకు ఒప్పందం చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో చర్చల అనంతరం అమెరికాకు డీజిల్ సరఫరా చేసేందుకు అంగీకారం కుదిరింది. ఇంధన ధరలను తగ్గించేందుకు తీసుకున్న ఈ నిర్ణయం ట్రంప్ ద్వంద్వ వైఖరిని బయటపెడుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై 100 శాతం వరకు సుంకాలు విధించే అధికారం కల్పించే చట్టంపై ట్రంప్ సంతకం చేసిన కొద్ది వారాల్లోనే ఈ ఒప్పందం కుదరడం గమనార్హం. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు రష్యాపై ఒత్తిడి పెంచుతానన్న ట్రంప్.. ఇప్పుడు అదే దేశం నుంచి ఇంధనం కొనుగోలు చేయడం ఆయన విధానాల్లోని వైరుధ్యాలను ప్రశ్నిస్తోంది. అమెరికాలో ఇంధన ధరలు తగ్గించడమే ఈ ఒప్పందం వెనుక ప్రధాన లక్ష్యమని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా పరిశోధనా సంస్థ కాటో ఇన్‌స్టిట్యూట్ ఉపాధ్యక్షుడు స్కాట్ లిన్సికోమ్ ఈ పరిణామంపై చమత్కరించారు. రష్యా చమురు కొనుగోలు చేసే దేశాలపై సుంకాలు విధించే అధికారం ట్రంప్‌కు ఉన్నప్పుడు, అమెరికాపై అమెరికానే సుంకాలు విధించగలదా? అంటూ ప్రశ్నించారు. ట్రంప్ రష్యాపై ఆంక్షలు విధి

# ఎమర్జెన్సీ కాదు..
# ఇది ఎమర్ జెన్ జీ..

-ఢిల్లీలో పోలీసుల దిగ్బంధనంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 10( డ్రీమ్ టైమ్స్)**
సీజేపీ ఆందోళన నేపథ్యంలో ఢిల్లీలో పోలీసులు, భద్రతా సిబ్బంది దిగ్బంధనం చేశారు. ఢిల్లీ వ్యాప్తంగా ఎక్కడ చూసినా పోలీసులే కనిపిస్తున్నారు. ఇదే సమయంలో సీజేపీ నేతలు సహా ప్రతిపక్ష నేతల్ని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. లాయర్లను హౌజ్ అరెస్టు చేశారు. ఈ పరిణామాలపై కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ నేత శశి థరూర్ స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా ఎన్నికల సంఘంపై విశ్వసనీయతను పెంచలేరు అంటూ వ్యాఖ్యానించారు.ఢిల్లీలో పరిస్థితి చూస్తుంటే.. ఇది ఎమర్జెన్సీ కాదని.. అప్రకటిత ఎమర్ జెన్ జీలా ఉందని వ్యాఖ్యానించారు. శనివారం శశిథరూర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ప్రభుత్వ తీరుపై విమర్శలు చేశారు. సీజేపీ ఆందోళన చేస్తుందనే ఉద్దేశంతో ఢిల్లీలో ప్రజలను ఇలా ఇబ్బందిపెట్టడం సరికాదని థరూర్ అన్నారు. ఢిల్లీలో భావ ప్రకటనా స్వేచ్ఛను పూర్తిగా తొలగించేశారని విమర్శించారు. ప్రతి 100 మీటర్లకు ఒక చెక్‌పాయింట్, తనిఖీలు, బారికేడ్ల ఏర్పాటు, 22,000 మంది భద్రతా సిబ్బంది మోహరింపు.. ఇవన్నీ ప్రజలు ఎన్నికల సంఘం సమగ్రతను శాంతియుతంగా ప్రశ్నించకుండా ఉండేందుకేనని మండిపడ్డారు. ఢిల్లీ రావాల్సిన 250 వరకు రైళ్లు రద్దయ్యాయని, మెట్రో సేవలు ఆగిపోయాయని ప్రస్తావించారు. అదుపులోకి తీసుకున్న వారిని వెంటనే విడుదల చేయాలని శశి థరూర్ డిమాండ్ చేశారు. బారికేడ్లు పెట్టి ప్రజలను అడ్డుకున్నంత మాత్రాన.. ప్రజల్లో ఎన్నికల సంఘం కోల్పోయిన విశ్వసనీయతను తిరిగి తీసుకరాలేరని విమర్శించారు. ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్న చర్యలు అత్యంత సిగ్గుచేటు అని ఆయన అభిప్రాయపడ్డారు.

## సీజేపీ నేత అభిజీత్
# దీప్కే నానమ్మ మృతి



**న్యూఢిల్లీ, అక్టోబర్ 10( డ్రీమ్ టైమ్స్)**
కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను ఢిల్లీ విమానాశ్రయంలో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. విమానంలో ఉన్న సమయంలోనే అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జంతర్ మంతర్ వద్ద నిరసనలో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీ వచ్చారు. అయితే దీప్కే ఇంట్లో విషాదం చోటుచేసుకున్నది. అభిజీత్‌ను అరెస్టు చేసిన కొన్ని గంటల్లోనే .. ఆయన నానమ్మ మృతిచెందారు. 85 ఏళ్ల సావిత్రిభాయ్ దీప్కే ఇవాళ మరణించినట్లు కొన్ని మీడియా సంస్థల ద్వారా తెలిసింది. గత కొన్ని రోజుల నుంచి సావిత్రిభాయ్ ఆరోగ్యం సరిగా లేదు. శనివారం ఉదయం ఆమె హింగోలి జిల్లాలోని తన స్వగ్రామం సంతుక్ పింప్రిలో ప్రాణాలు విడిచారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ఇవాళ సీజేపీ నిరసన చేపట్టాల్సి ఉన్నది. అయితే ఆ నిరసనలో పాల్గొనేందుకు వస్తున్న దీప్కేతో పాటు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకాలను అదుపులోకి తీసుకున్నారు.

## రియాద్ ఎయిర్‌పోర్టుపై మళ్లీ దాడి



**న్యూఢిల్లీ, అక్టోబర్ 10( డ్రీమ్ టైమ్స్)**
ఈ దాడిలో పలువురు గాయపడగా.. భద్రతా కారణాల దృష్ట్యా అతను బాధితుల పేర్లు వెల్లడించలేదు. పేలుడు శబ్దం వచ్చిన వెంటనే అధికారులు అప్రమత్తం అయ్యారు. ఎయిర్‌పోర్టు మొత్తాన్ని ఖాళీ చేయించారు. ఘటనా స్థలానికి 12 అంబులెన్సులు చేరుకున్నాయి. అధికారులు సహాయ చర్యలను చేపట్టారు. విమాన సర్వీసులను నిలిపివేశారు. ప్రయాణికులు విమానాశ్రయానికి వచ్చేముందు సంబంధిత సంస్థలతో ఫ్లైట్ వివరాలు తెలుసుకుని అదే టైమ్‌కు రావాలని ఎయిర్‌పోర్టు అధికారులు అడ్వయిజరీ జారీ చేశారు. దాదాపు నాలుగు గంటల తర్వాత విమానాల రాకపోకలను ప్రారంభించారు. వారంలో ఇప్పటికే విమానాశ్రయంపై రెండుసార్లు దాడి జరిగింది. హౌతీల తిరుగుబాటుదారులు సౌదీపై దాడులు చేస్తున్నారు.

## ఫ్లై దుబాయ్ ఘటనపై ఎన్ఐఏ విచారణ




**న్యూఢిల్లీ, అక్టోబర్ 10( డ్రీమ్ టైమ్స్)**
ఈ ఘటనలో భారతీయ పౌరుడిపై దాడి జరిగిందని కేంద్రం ధ్రువీకరిస్తూ.. ఉగ్ర చర్యలపై పూర్తి స్థాయి విచారణ జరపాలని తెలిపింది. దీంతో ఎన్ఐఏ రంగంలోకి దిగింది.అసలు ఆ రోజు కాక్‌పిట్‌లో ఏం జరిగింది, ఒమన్ కో-పైలట్ మచ్చర్ మీద దాడి చేయడానికి ఉసిగొల్పిన కారణాలు, ఇతర విషయాలన్నింటిపై విచారణ జరపనున్నది. మచ్చర్ విమానంలో దాడి జరిగిన రోజు ఉగ్ర కుట్రను భగ్నం చేశాడు.

# ఎంతమంది పోలీసులనైనా తెచ్చుకోండి.. భయపడం!

-ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ సవాల్

-10 వేలైనా.. 30 వేలైనా వెనక్కి తగ్గబోమని ప్రకటన

-విద్యార్థులు, నాయకులను అరెస్టు చేసినా పోరాటం ఆగదని స్పష్టీకరణ

-యువత పోరాటాలను కొనసాగించాలని పిలుపు

-రాజ్యాంగంపై దాడి చేస్తున్న వారిని గద్దె దించుతామని వ్యాఖ్య

-ఎక్స్ వేదికగా వీడియో విడుదల చేసిన కాంగ్రెస్ అగ్రనేత

న్యూఢిల్లీ



ఎంతమంది పోలీసులను రంగంలోకి దించినా తాము భయపడబోమని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీకి సవాల్ విసిరారు. విద్యార్థులు, నాయకులను అరెస్టు చేసినా తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ వీడియోను విడుదల చేశారు. నిరసనలను అణచివేసేందుకు భారీగా పోలీసులను మోహరించినా వెనక్కి తగ్గేది లేదని పేర్కొన్నారు. 'మోదీజీ.. ఎంతమంది పోలీసులనైనా తెచ్చుకోండి. 10 వేల మంది, 20 వేల మంది, 30 వేల మంది వచ్చినా మేం భయపడం. విద్యార్థులను, నాయకులను అందరినీ అరెస్టు చేయండి. అయినా మా పోరాటం ఆగదు. మిమ్మల్ని చుట్టుముడుతున్నాం' అని రాహుల్ వ్యాఖ్యానించారు. దేశ యువత చేస్తున్న పోరాటాన్ని చూసి గర్విస్తున్నానని పేర్కొంటూ, వారు తమ ఆందోళనలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. యువతకు అండగా తామంతా ఉన్నామని భరోసా ఇచ్చారు. రాజ్యాంగంపై దాడి చేస్తున్న వారిని అధికార పీఠం నుంచి దించేవరకు పోరాటం కొనసాగిస్తామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

# నేను రెడీ.. అఖిలేశ్ రెడీనా?

-అయోధ్య బరిలో అఖిలేశ్‌తో నేరుగా తలపడేందుకు యోగి సవాల్

-అఖిలేశ్ సిద్ధమైతే తానూ సిద్ధమేనని సీఎం ప్రకటన

-రాజ్యసభ సీట్ల కేటాయింపుపై సమాజ్‌వాదీ పార్టీకి యోగి చురకలు

--వెనుకబడిన వర్గాలు, దళితులకు అవకాశమివ్వలేదని విమర్శ

-గత పాలనలో యువతకు ఉద్యోగాలు, రైతులకు భరోసా కరువయ్యాయని ఆరోపణ

-అయోధ్య అభివృద్ధితోపాటు వచ్చే ఎన్నికల్లో 80 శాతం సీట్లు ఎన్డీయేకే వస్తాయని ధీమా



న్యూఢిల్లీ

దమ్ముంటే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అయోధ్య నుంచి పోటీ చేయాలన్న సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సవాల్‌ను యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వీకరించారు. అఖిలేశ్ యాదవ్ కూడా అయోధ్య నుంచి బరిలోకి దిగి తనపై గెలువాలని ప్రతి సవాల్ విసిరారు. ఇద్దరి మధ్య నేరుగా పోటీ జరగాలని కండిషన్ పెట్టారు. అందుకు అఖిలేష్ రెడీ అయితే తానూ రెడీ అని చెప్పారు. శనివారం బలరాంపూర్‌లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న యోగి ఈ వ్యాఖ్యలు చేశారు. సమాజ్‌వాదీ పార్టీకి కుటుంబం గురించి తప్ప మరో ఆలోచన లేదని ఎద్దేవాచేశారు. ఇటీవల ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ ఇద్దరు అభ్యర్థులను బరిలోకి దింపిందని చెప్పారు. వారిలో అఖిలేశ్ బాబాయి రామ్ గోపాల్ యాదవ్ ఒకరని, మరో సీటును పారిశ్రామికవేత్త ధన్‌రాజ్ పరిమల్ నత్వానీకి కేటాయించారని విమర్శించారు. వెనుకబడిన వర్గాలు, దళితులు, బ్రాహ్మణులు సహా ఇతర వర్గాలకు అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. సమాజ్‌వాదీ పార్టీ చెప్పే 'పీడీఏ' కు కుటుంబ అభివృద్ధి సంస్థ, రాష్ట్రాన్ని ముంచే కూటమి అని కొత్త అర్థాలు చెబుతూ యోగి విమర్శలు గుప్పించారు. గతంలో సమాజ్‌వాదీ పార్టీ పాలనలో యువతకు ఉద్యోగాలు రాలేదని, రైతులు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. అయోధ్యలో గతంలో రోజుకు మూడు, నాలుగు గంటలే విద్యుత్ సరఫరా ఉండేదని, పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉండేవని యోగి అన్నారు. ఇప్పుడు నగరం రామరాజ్యానికి ఉదాహరణగా నిలుస్తోందని యోగీ చెప్పారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 80 శాతం సీట్లు ఎన్డీయే గెలుస్తుందని యోగి ధీమా వ్యక్తంచేశారు. మిగిలిన సీట్లు ఇతర పార్టీలకు వెళ్లినా బలరాంపూర్ అభివృద్ధి ఆగదని చెప్పారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై జరుగుతున్న నిరసనలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు హద్దులు దాటి వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.

# ఎక్కడున్నా మూలాలు మర్చిపోవద్దు

(మొదటి తరువాయి)

తమ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడానికి దోహదపడతాయని సీతక్క తెలిపారు. బతుకమ్మ వంటి పండుగలు తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయతకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకలని పేర్కొన్నారు. విదేశాల్లోనూ సంప్రదాయాలను కొనసాగిస్తూ, పుట్టిన నేలతో అనుబంధాన్ని కాపాడుకోవడం గొప్ప విషయమని ఆమె అన్నారు.

# 13న అమరావతికి విజయ్

(మొదటి తరువాయి)



తాగునీటి అవసరాలు ఈ భేటీలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులపై ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో చెన్నై నీటి అవసరాలపై చర్చకు ప్రాధాన్యం ఏర్పడింది. దక్షిణాది రాష్ట్రాల మధ్య నదుల అనుసంధానంపైనా ఇరువురు ముఖ్యమంత్రులు చర్చించే అవకాశముంది. ముఖ్యంగా గోదావరి-కృష్ణా-కావేరి నదుల అనుసంధానానికి సంబంధించిన అంశాలు చర్చకు రావచ్చని సమాచారం. ఈ ప్రతిపాదన అమలుకు సంబంధించి రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం సాధించడం కీలకంగా మారింది. విజయ్ పర్యటనలో ఈ అంశాలపై ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. విజయవాడలో నిర్వహించనున్న ఉత్సవంతో పాటు జాతీయ సరస్ ప్రదర్శనను కూడా విజయ్ సందర్శించే అవకాశం ఉంది. చంద్రబాబుతో భేటీ అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోనూ ఆయన సమావేశం కానున్నట్లు సమాచారం. ఈ పర్యటనలో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కూడా విజయ్ కలిసే అవకాశముందని టీవీకే వర్గాలు పేర్కొన్నాయి. ఈ భేటీలకు సంబంధించిన అధికారిక వివరాలు వెల్లడైతే పర్యటన అజెండాపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# అట్టుడికిన ఢిల్లీ

-సీఈసీ రాజీనామా, ఓటరు జాబితా సవరణ ఉపసంహరణకు సీజేపీ ఆందోళన

-జంతర్‌మంతర్ చేరకముందే నేతలు, కార్యకర్తల అరెస్టులు

-ధ్రువ్ రాఠీని గురుగ్రామ్‌లో గృహనిర్బంధం చేసిన పోలీసులు

-మమతా బెనర్జీ, కేజ్రీవాల్ సహా పలువురు ప్రముఖుల అదుపులోకి

-దాదాపు 7 వేల మందిని అరెస్టు చేసినట్లు సమాచారం

-న్యాయవాదులు, జర్నలిస్టులనూ నిర్బంధించారన్న ఆరోపణలు

-సొంత ప్రజలపైనే కేంద్రం యుద్ధం ప్రకటించింది: కాంగ్రెస్

-ఇది అప్రకటిత ఎమర్జెన్సీ.. 24 గంటల్లో విడుదల చేయాలి: వాంగ్చుక్

-ఇది ఫ్లాప్ షో' అంటూ బీజేపీ కామెంట్.

-నేడు మరోసారి నిరసనలకు సీజేపీ పిలుపు





న్యూఢిల్లీ:

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఉపసంహరణ డిమాండ్లతో సీజేపీ శనివారం చేపట్టిన నిరసనతో దేశ రాజధాని అట్టుడికింది. ఆందోళనకారులు జంతర్‌మంతర్‌కు చేరకుండా పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. నగరవ్యాప్తంగా భారీగా పోలీసు, పారామిలటరీ బలగాలను మోహరించి ముందస్తు అరెస్టులకు దిగారు. సుమారు 25 వేల మందికి పైగా భద్రతా సిబ్బందిని రంగంలోకి దించినట్లు సమాచారం. పలువురు రాజకీయ నేతలు, విద్యార్థి నాయకులు, సామాజిక కార్యకర్తలు సహా దాదాపు 7 వేల మందిని అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ చర్యలపై సీజేపీ, ప్రతిపక్ష పార్టీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ముంబై నుంచి ఢిల్లీకి చేరుకున్న విమానంలోనే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనతోపాటు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాలను కూడా నిర్బంధించారు. ప్రధాన నిర్వాహకుడు ధ్రువ్ రాఠీని గురుగ్రామ్‌లోని ఆయన నివాసంలో గృహనిర్బంధం చేసినట్లు సమాచారం. విమానం ఢిల్లీలో దిగిన వెంటనే పోలీసులు లోపలికి ప్రవేశించి తమ నాయకులను అదుపులోకి తీసుకున్నారని సీజేపీ కార్యకర్తలు ఆరోపించారు. తమ నేతలను నేరస్తుల మాదిరిగా వ్యవహరిస్తూ నిర్బంధించారని దీప్కే విమర్శించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలోనూ ఇలాంటి పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు. తాను అరెస్టయినా జంతర్‌మంతర్ వద్ద నిరసనకు అజింక్య శిండే నాయకత్వం వహిస్తారని, నాయకులు లేకున్నా దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతాయని ముందుగా విడుదల చేసిన వీడియోలో పేర్కొన్నారు. మరోవైపు జంతర్‌మంతర్, కన్నాట్ ప్లేస్, మింటో బ్రిడ్జి తదితర ప్రాంతాల్లో నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. జంతర్‌మంతర్‌కు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించిన పలువురు న్యాయవాదులను కూడా అదుపులోకి తీసుకున్నారు. సుప్రీంకోర్టు నుంచి ర్యాలీగా బయలుదేరిన న్యాయవాదులను పోలీసులు అడ్డుకోవడంపై బార్ అసోసియేషన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. సీజేపీ జోక్యంతో సుమారు 60 మంది న్యాయవాదులను విడుదల చేసినట్లు సమాచారం. ఐఎన్ఏ మార్కెట్ సమీపంలో ఏఐఎస్ఏ అధ్యక్షురాలు నేహా బోరా, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, న్యాయవాది ప్రశాంత్ భూషణ్, సామాజిక కార్యకర్త యోగేంద్ర యాదవ్‌లను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ జంతర్‌మంతర్‌కు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఆయనతోపాటు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, ఢిల్లీ విభాగం నేత సౌరభ్ భరద్వాజ్, పలువురు ఎమ్మెల్యేలను అదుపులోకి తీసుకున్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని కేజ్రీవాల్ విమర్శించారు. యువత నిరంకుశత్వానికి భయపడబోదని, ఓటరు జాబితా సవరణ అంశంపై సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీతోపాటు ఎంపీలు డెరెక్ ఓబ్రియెన్, దోలా సేన్ తదితరులను పోలీసులు నిర్బంధించారు. చండీగఢ్‌లో ఆప్ చేపట్టిన నిరసనలో మనీష్ సిసోడియా సహా పలువురు నేతలను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. శ్రీనగర్‌లోనూ నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ నేతల ర్యాలీలను పోలీసులు అడ్డుకున్నారు. ముంబైలోనూ నిరసనలకు సంబంధించి పలువురిని పోలీసులు నిర్బంధించినట్లు వార్తలు వచ్చాయి. ఆందోళనల సందర్భంగా వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టులను కూడా పోలీసులు నిర్బంధించారనే ఆరోపణలు వచ్చాయి. ప్రెస్ గుర్తింపు కార్డులు చూపించినప్పటికీ తమను వాహనాల్లోకి ఎక్కించారని, కొందరి నుంచి అధికారిక పరికరాలను స్వాధీనం చేసుకున్నారని పలువురు విలేకరులు పేర్కొన్నారు. ఈ పరిణామాలపై సామాజిక మాధ్యమాల్లోనూ విమర్శలు వెల్లువెత్తాయి. ఈ అరెస్టులపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. సొంత ప్రజలపైనే కేంద్రం యుద్ధం ప్రకటించినట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించింది. మరోవైపు సీజేపీ నిరసనను బీజేపీ 'ఫ్లాప్ షో'గా అభివర్ణించినట్లు సమాచారం. విదేశీ శక్తులతో సీజేపీ కుమ్మక్కయిందని నవీన్ ఆరోపించారు. నిరసనకారుల అరెస్టులపై ప్రముఖ పర్యావరణవేత్త, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్చుక్ తీవ్రంగా స్పందించారు. దేశంలో అప్రకటిత అత్యవసర పరిస్థితి నెలకొన్నట్లుగా ఉందని విమర్శించారు. నిర్బంధంలో ఉన్న కార్యకర్తలను 24 గంటల్లో విడుదల చేయకపోతే లేహ్‌లో లేదా ఢిల్లీలో మరోసారి నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు. ప్రభుత్వం చర్చల ద్వారా సమస్యను పరిష్కరిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు సీజేపీ ఆదివారం కూడా నిరసనలు కొనసాగించనున్నట్లు ప్రకటించడంతో ఢిల్లీలో ఉద్రిక్తతలు కొనసాగనున్నాయి.

# బీసీలపై వైసీపీ పగ

(మొదటి తరువాయి)



దాన్ని హైకోర్టు కొట్టివేసింది. దానిపై కనీసం అప్పీల్ చేసే ప్రయత్నం కూడా జగన్ చేయలేదు." అని సీఎం చంద్రబాబు అన్నారు. బీసీలకు రాజకీయాధికారం కల్పించడంపై వైసీపీకి చిత్తశుద్ధి లేదని, ఈ విషయం పలు సందర్భాల్లో రుజువైందని గుర్తుచేశారు. డెడికేటెడ్ కమిషన్ వేయకుండానే ఉత్తుత్తి జీవోలు ఇవ్వడం, మనం డెడికేటెడ్ కమిషన్ వేసి పక్కాగా రిజర్వేషన్లు అమలు చేసే సమయానికి దానిపై కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకోవడం...ఇవన్నీ బీసీలపై వైసీపీకి ఉన్న చిన్నచూపును చాటే విషయాలని సీఎం వ్యాఖ్యానించారు. "బీసీలకు తొలి నుంచీ టీడీపీ వెన్నెముకగా నిలిచింది. 34 శాతం కన్నా ఎక్కువ రిజర్వేషన్లు కల్పించడంలో భాగంగా చట్టబద్ధంగా వారికి ఎంత వరకు న్యాయం చేయాలో చేద్దాం. పార్టీ పరంగా కూడా న్యాయం చేద్దాం." అని సీఎం అన్నారు. అప్పట్లో హైకోర్టు కొట్టివేసిన వెంటనే వైసీపీ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లి ఉంటే బీసీలకు అన్యాయం జరిగేది కాదని కొందరు మంత్రులు అన్నారు. బీసీలకు రాజకీయ అధికారం దక్కకూడదన్న ఏకైక లక్ష్యంతో జగన్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అయితే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన జీవోలను కోర్టులు కొట్టివేసినా డెడికేటెడ్ కమిషన్ ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేసినా బీసీలకు 24 శాతం కన్నా ఎక్కువ రిజర్వేషన్లు లభిస్తాయని సీఎం అన్నారు. పట్టణాల్లో బీసీ జనాభా బాగా పెరిగిందని, దానికి అనుగుణంగా వారికి ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందేనని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా బీసీలకు తగిన న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. "ఎన్టీఆర్ హయాంలో బీసీలకు 24శాతం రిజర్వేషన్ కల్పించాం. మీ హయాంలో (చంద్రబాబు) 34 శాతానికి పెంచాం. వైసీపీ అసమర్థత వల్ల మళ్లీ 24 శాతానికి తగ్గిపోయాయి." అని ఆవేదన వ్యక్తం చేశారు.

# టీడీపీతోనే బీసీలకు సాధికారత

(మొదటి తరువాయి)

అనిత తదితరులతో కలిసి సచివాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలు పార్టీకి అండగా నిలిచారని అన్నారు. 1987లో అప్పటి సీఎం ఎన్టీఆర్ బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. అనంతరం 1995లో పంచాయతీరాజ్ చట్టానికి సవరణలు చేసి, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచారని పేర్కొన్నారు. తదనంతరం వచ్చిన ప్రభుత్వాలు ఈ రిజర్వేషన్ల ఆధారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాయని తెలిపారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిందని విమర్శించారు. దీనివల్ల వివిధ స్థాయిల్లో సుమారు 17 వేల రాజకీయ పదవులను బీసీలు కోల్పోయారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పునరుద్ధరించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, గతంలో ఉన్న చట్టపరమైన నిబంధనల ఆధారంగా ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసిందని తెలిపారు. అయితే న్యాయస్థానాల్లో ఎదురైన అభ్యంతరాల నేపథ్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించి చట్టబద్ధంగా బీసీలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు.

## నాకు ఎనిమిది నోబెల్ బహుమతులు రావాల్సింది!

న్యూఢిల్లీ: ఈ ఏడాది కూడా నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను ఇప్పటివరకు ఎనిమిది యుద్ధాలను ఆపానని, ప్రతి యుద్ధానికి ఒక్కో పురస్కారం ఇచ్చినా తనకు ఎనిమిది నోబెల్ శాంతి బహుమతులు రావాల్సిందని వ్యాఖ్యానించారు. సిరాక్యూస్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో మాట్లాడిన ఆయన నోబెల్ కమిటీ, నార్వేపై విమర్శలు గుప్పించారు. అమెరికా అధ్యక్షుడిగా తాను శాంతి కోసం చేసిన ప్రయత్నాలను గుర్తించకపోవడం నార్వేకు శాశ్వత మచ్చగా మిగిలిపోతుందని అన్నారు. నోబెల్ శాంతి బహుమతి ఎంపిక చేసిన విధానంపై ట్రంప్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నిర్ణయం తీసుకున్నవారు అవమానకరమైన పని చేశారని, నోబెల్ కమిటీలో ఉన్నవారు ప్రజాస్వామ్య వ్యతిరేకులంటూ విమర్శించారు. పురస్కారం అందుకున్న నవీ పిళ్లై గురించి తనకు ఇంతకుముందు తెలియదని వ్యాఖ్యానించారు. ఐక్యరాజ్యసమితిలో పనిచేసే ఉదారవాద వ్యక్తికి బహుమతి ఇచ్చారని ఎద్దేవా చేస్తూనే, ఆమెకు అభినందనలు తెలిపారు. తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఎనిమిది యుద్ధాలను ఆపానని ట్రంప్ మరోసారి చెప్పుకున్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధం జరగకుండా నివారించి సుమారు ఐదు కోట్ల మంది ప్రాణాలను కాపాడానని పేర్కొన్నారు. ఇరాన్ అణుబాంబును సంపాదించకుండా అడ్డుకోవడం ద్వారా పశ్చిమాసియా, యూరప్, అమెరికాకు ఎదురయ్యే ప్రమాదాన్ని తప్పించానని అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఇరాన్ సంఘర్షణతో పాటు రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని కూడా త్వరలో ముగించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

# నేడు భారత్, వెస్టిండీస్ మూడో టీ20

(మొదటి తరువాయి)

కలిపి 501 పరుగులు చేయగా, భారత్ నిర్దేశించిన 250 పరుగుల లక్ష్యాన్ని వెస్టిండీస్ మరో ఓవర్ మిగిలుండగానే ఛేదించింది. ఈ నేపథ్యంలో భారత బౌలర్లు ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేయడంపై దృష్టి పెట్టాల్సి ఉంది. రాంచీ మ్యాచ్‌లో ఫీల్డింగ్ తప్పిదం భారత్ విజయావకాశాలను దెబ్బతీసింది. మయాంక్ యాదవ్ జారవిడిచిన క్యాచ్‌ను సద్వినియోగం చేసుకున్న షెర్ఫేన్ రూథర్‌ఫర్డ్ 37 బంతుల్లో 84 పరుగులతో చెలరేగాడు. షాయ్ హోప్ కూడా అద్భుతమైన ఫామ్‌లో ఉండటంతో వెస్టిండీస్ బ్యాటింగ్ బలంగా కనిపిస్తోంది. ఈ పర్యటనలో ఇప్పటికే రెండు సెంచరీలు సాధించిన హోప్‌ను త్వరగా ఔట్ చేయడం భారత్‌కు కీలకం కానుంది. క్యాచ్‌లను అందిపుచ్చుకోవడంతో పాటు ప్రత్యర్థి బ్యాటర్ల భాగస్వామ్యాలను విడదీయడంపై భారత జట్టు ప్రత్యేక దృష్టి సారించాలి. భారత్‌కు మాత్రం శ్రేయస్ అయ్యర్, సంజు శాంసన్ ఫామ్‌లోకి రావడం ఊరటనిస్తోంది. రాంచీ మ్యాచ్‌లో శ్రేయస్ 102 పరుగులతో నాటౌట్‌గా నిలవగా, సంజు 41 బంతుల్లో 82 పరుగులు సాధించాడు. వీరిద్దరూ ఇదే జోరును కొనసాగిస్తే భారత బ్యాటింగ్ మరింత బలపడుతుంది. మరోవైపు తుది జట్టు కూర్పుపై ఆసక్తి నెలకొంది. పరిస్థితులకు అనుగుణంగా మధ్య వరుసలో ఆటగాళ్ల స్థానాలను మార్చే అవకాశం ఉందని కోచ్ గౌతమ్ గంభీర్ సంకేతాలిచ్చాడు. బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ మెరుగుపడాల్సి ఉంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో అతడు 79 పరుగులు ఇచ్చి ఒక వికెట్ మాత్రమే తీశాడు. మయాంక్ యాదవ్ మాత్రం వేగవంతమైన బంతులతో ఆకట్టుకుంటున్నాడు. రెండు మ్యాచ్‌ల్లో మూడు వికెట్లు పడగొట్టిన మయాంక్‌కు గంభీర్ కీలక సూచనలు చేశాడు. గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయగలిగితే అదే సహజ బలాన్ని కొనసాగించాలని, అనవసర ప్రయోగాలకు దూరంగా ఉండాలని సూచించాడు. రెండో టీ20లో హెట్మయర్ వికెట్ తీసిన బంతి గంటకు 144.5 కిలోమీటర్లు, పావెల్ వికెట్ తీసిన బంతి 149.5 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లోనూ మయాంక్ తన వేగాన్ని కొనసాగిస్తాడా, భారత బౌలర్లు పరుగుల ప్రవాహాన్ని అడ్డుకుంటారా అన్నది ఆసక్తికరంగా మారింది.

# సంపాదకీయం

## ఢిల్లీ పాలకుల గుండెల్లో రైళ్లు



రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, హస్తిన పాలకులు ఆడుతున్న ప్రమాదకరమైన ఆట భవిష్యత్తు రాజకీయాలను నియంతృత్వ పోకడల వైపు మళ్లిస్తున్నది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను అడ్డుపెట్టుకుని ఆడుతున్న నాటకాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఈ నేపథ్యంలో సర్ పేరిట జరిగిన అక్రమాలపై బాధ్యత వహిస్తూ సీఈసీ రాజీనామా చేయాలని యువతరం పోరుబాట పట్టింది. నేడు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద భారీ ఆందోళనకు సిద్ధమైంది. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో 'జెన్-జీ సీజన్-1' ఆందోళన దెబ్బను రుచిచూసిన బీజేపీ పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. అందుకే ఢిల్లీకి వెళ్లే చాలా రైళ్లను రద్దు చేశారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల వల్ల ఏర్పడే పాలనా వ్యవస్థ. ప్రజలే తమ పాలకులను ఎన్నుకునే గొప్ప విధానం. ప్రపంచంలో కాలక్రమంలో రాచరికం, నియంతృత్వం, సైనిక పాలన ఇలా ఎన్నో రకాల పాలనా పద్ధతులు రాజ్యమేలాయి. కానీ మహోన్నతమైనది, అత్యాధునికమైనది ప్రజాస్వామ్యమే. కానీ ఈ వ్యవస్థలోనూ కొందరు నియంతృత్వ పోకడలు కలిగిన నేతలు ప్రవేశించడంతో సమస్యలు మొదలయ్యాయి. దేశ, రాజ్యాంగ నిర్మాతలు గొప్ప వ్యవస్థలను రూపొందించారు. కానీ పాలకులకు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలపై విశ్వాసం లేకపోతే అవి అమలుకు నోచుకోవడం కష్టమే. కేంద్రంలో పద్నాలుగేండ్లుగా బీజేపీ పాలనలో ప్రజాస్వామిక విలువలు అపహాస్యం అవుతున్నాయి. ఏం చేసైనా, ఎంతకు దిగజారైనా అధికారం హస్తగతం చేసుకోవాలి, చేజిక్కిన అధికారాన్ని గుప్పిట్లోనే పెట్టుకోవాలి అనే అధికార, రాజ్యవిస్తరణ కాంక్షతో కమలం పార్టీ కార్యాచరణ అమలు చేస్తున్నది. దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే సన్నద్ధత, శాస్త్ర, సాంకేతిక రంగాలకు ప్రోత్సాహం అవసరం. కానీ బీజేపీకి ఆ ధ్యాస లేదు. ఎంతసేపూ పగటివేషాలు, పడికట్టు పదాల ప్రసంగాలే పాలన అనుకుంటున్నది. బీజేపీ విద్వేషాలు రెచ్చగొట్టి సమాజంలో చీలిక తీసుకొస్తున్నది. అభంశుభం తెలియని యువత మెదళ్లలో అసత్యాలతో విషం నింపి, వారిని అంధభక్తులుగా మార్చుతున్నది. ప్రజాతీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం, ఇతర పార్టీలు అధికారంలో ఉన్నచోట పాలకపక్షాలను చీల్చడం, తమ బుట్టలో వేసుకోవడం, పొత్తు పెట్టుకున్న పార్టీల్లోనూ చిచ్చుపెట్టడం చూస్తూనే ఉన్నాం. ఇక బీజేపీ పాలకుల 'వాషింగ్ పౌడర్ నిర్మా' రాజకీయాల గురించి తెలిసిందే! దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని నేతలను తమ పంచన చేర్చుకోవడం, వారికి పదవులు కట్టబెట్టడం, ఆ తర్వాత కేసులు మాఫీ కావడం ఇదంతా బహిరంగంగానే జరుగుతున్నది. అధికారం దక్కించుకోవడం కోసం దబాయింపులకు పాల్పడు తూ, ఫిరాయింపులను ప్రోత్సహిస్తూనే మరో పక్కన ఎన్నికల వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కంకణం కట్టుకున్నది. ఆఖరికి ఓటరు జాబితా సమగ్ర సవరణ పేరుతో జరుగుతున్న ఓటర్ల ఏరివేత ప్రక్రియ తీవ్ర విమర్శలకు దారితీస్తున్నది. 'సర్' అనేది బోగస్ ఓటర్లను తొలగించేదిగా సాగాలి. కానీ లక్షలాది అర్హులైన ఓటర్లను అకారణంగా తొలగించడం, తాము అర్హులని నిరూపించుకునేందుకు సమయం ఇవ్వకపోవడం, ఈ లోపు ఎన్నికల తంతు పూర్తి కావడం, ఇదంతా చూస్తూ కూడా తప్పొప్పులు చెప్పాల్సిన వ్యవస్థలు చోద్యం చూడటం మరో విషాదం. ప్రజాప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్ 22 ప్రకారం ఓటరు జాబితా నుంచి ఎవరి పేరైనా తొలగించాలంటే ముందుగా నోటీసు ఇచ్చి, వాదన విన్న తర్వాతనే నిర్ణయం తీసుకోవాలి. ఓటరు మరణిస్తే తప్ప, నోటీసు ఇవ్వకుండా జాబితా నుంచి పేరు తొలగించకూడదు. లాల్ బాబు హుస్సేన్ వర్సెస్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కేసులో సుప్రీంకోర్టు కూడా ఇదే విషయాన్ని స్పష్టంచేసింది. ఇదే విషయాన్ని ఇటీవల నల్సార్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ తేల్చిచెప్పారు. కానీ గంపగుత్తగా ఓట్లను తొలగించడం, ఆ తర్వాత వాదన వినేందుకు టైమ్ ఇవ్వకపోవడం ఏం పద్ధతి? నోటీసులు ఇవ్వడం అంటే శాశ్వతంగా ఓటును తొలగించినట్టు కాదని అధికాలు సూక్తులు చెప్తున్నారు. విచారణ పూర్తయి, ఎప్పుడో తిగి జాబితాలో పేరు చేర్చుతారా? ఈ లోపు జరిగిన ప్రజాస్వామిక హననానికి ఎవరు బాధ్యులు? ఓట్ల తొలగింపు ఫలితాలు ఎలా ఉంటాయో బెంగాల్‌లో చూశాం. అక్కడ దాదాపు 91 లక్షల ఓట్లు తొలగించారు. అప్పీళ్లకు వెళ్లిన 27 లక్షల మంది ఓటు హక్కు వినియోగించుకోలేకపోయారు. రాష్ట్రవ్యాప్తంగా 65 మంది ఎన్నికల అధికారులు కూడా ఓటు హక్కును కోల్పోయారంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. ఎన్నికలు నిర్వహించడానికి అర్హత కలిగిన వాళ్లు, ఓటు వేయడానికి అర్హులు కాదన్నమాట. ఇదీ విచిత్రం. ఈ నేపథ్యంలో బీజేపీ 46 శాతం ఓట్లతో 206 సీట్లను దక్కించుకున్నది. చాలా నియోజకవర్గాల్లో గెలిచిన అభ్యర్థి మెజారిటీ, తొలగించిన ఓట్ల కంటే తక్కువ. అంటే ఓట్ల తొలగింపుతో గెలుపోటములు ప్రభావితమయ్యాయని తేలింది. కానీ ఈసీ నిష్పక్షపాతంగా ఉన్నదంటే నమ్మాలంట! 'నవ్వి పోదురుగాక నాకేటి సిగ్గు.. నా యిచ్చయే గాక నాకేటి వెరపు' అనే కృష్ణశాస్త్రి కవిత గుర్తొస్తున్నది. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడే క్రమం కూడా వివిధ పరిణామాలను సంతరించుకున్నది. గతంలో దొంగ ఓట్లు వేయడం, పోలింగ్ బూత్‌లు ఆక్రమించి, రిగ్గింగ్‌కు పాల్పడటం, బ్యాలెట్ బాక్సులు ఎత్తుకెళ్లడం.. ఇలాంటి ఘటనలు జరిగేవి. ఇప్పుడు ఏకంగా ఓటర్లనే మాయం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అసలు దేశంలో ప్రజాస్వామ్యం ఎటు పోతున్నది? ఇది నియంతృత్వానికి దారితీస్తున్నదా? అని అందరూ నిట్టూరుస్తున్న క్రమంలో ఒక ఆశాదీపంలా తళుక్కున మెరిసింది.. జెన్-జీ పోరాటం. పాలకపక్షాల అహంకార సౌధాలను కూల్చి, ప్రజాస్వామిక స్ఫూర్తిని చాటేందుకు సిద్ధమైంది. అప్రజాస్వామిక పాలన రాజ్యమేలుతుంటే ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ విఫలమైంది. చేతగాని, చేవలేని ఆ పార్టీ నాయకత్వం పట్ల ప్రజల్లో ఆశలు అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ప్రజాస్వామిక హక్కులను బీజేపీ పాలకులు నడిబజారులో బేరానికి పెడుతుంటే, చూసి తట్టుకోలేక యువతరం కదం తొక్కింది. 'ఇది మా దేశం, మా భవిష్యత్తును మేం కాపాడుకుంటాం' అని పోరు నడుపుతున్నది. ఈ క్రమంలో ఈసీలో అంతర్గతంగా జరిగిన లుకలుకలు బయటపడుతున్నాయి. కొత్త ఓటరు నమోదుకు సంబంధించిన ఫారం-6పై ఇద్దరు ఈసీల అభ్యంతరాలను సీఈసీ పరిగణనలోకి తీసుకోలేదని బయటపడ్డది. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం సంచలనం సృష్టించింది. ఇక జెన్-జీ, ప్రజాపోరాటం ఉధృతమైంది.

# తెలంగాణ పూల జాతర

తెలంగాణ సంస్కృతికి, ఆచార సంప్రదాయాలకు సజీవ రూపం బతుకమ్మ పండుగ. ప్రకృతిని పూజిస్తూ, ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పే ఈ మహోత్సవం తెలంగాణ రాష్ట్ర పండగలలో అత్యంత విశిష్టమైనది. వర్షరుతువు ముగిసి, శరదృతువు ఆరంభమయ్యే ఆశ్వయుజ మాసంలో, తొమ్మిది రోజులపాటు ఈ సంబరాలు అంబరాన్ని తాకుతాయి. భారతదేశ సాంస్కృతిక ముఖచిత్రంలో తెలంగాణ రాష్ట్రానికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఇక్కడి ఆచారాలు, సంప్రదాయాలు జీవన విధానానికి ప్రతీకలు. అలాంటి తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి, సంస్కృతికి అద్దం పట్టే అతిపెద్ద మహోత్సవం 'బతుకమ్మ పండుగ'. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ప్రకృతిని దైవంగా భావించి పూజించే ఒక అద్భుతమైన జీవన వేడుక. భాద్రపద అమావాస్య (మహాలయ అమావాస్య) నాడు ప్రారంభమై, తొమ్మిది రోజుల పాటు సాగే ఈ ఉత్సవం తెలంగాణ ఆడపడుచుల గుండె చప్పుడు. తెలంగాణ అనగానే గుర్తుకువచ్చేది పల్లెటూరి పచ్చదనం, గుబాళించే పూలవనం. ఆ పూలనే దైవంగా భావించి పూజించే అద్భుతమైన పండుగే బతుకమ్మ. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో..' అంటూ సాగే పాటలు, చప్పట్ల తాళాలు తెలంగాణ అంతటా ఒక కొత్త ఉత్తేజాన్ని, ఆధ్యాత్మిక రసానుభూతిని నింపుతాయి. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు; ప్రకృతితో మానవునికి ఉన్న అవినాభావ సంబంధానికి, స్త్రీ శక్తికి నిదర్శనం. సాయంత్రం కాగానే తెలంగాణ పల్లెలు, పట్టణాలు సరికొత్త శోభను సంతరించుకుంటాయి. ఇళ్లు, వాకిళు శుభ్రం చేసి ముగ్గులు వేస్తారు. పట్టుచీరలు, నగలతో అలంకరించుకున్న ఆడపడుచులు తాము పేర్చిన బతుకమ్మలను ఒకచోట (సాధారణంగా గ్రామ చౌరస్తా, చెరువు గట్టు లేదా దేవాలయ ప్రాంగణం) ఉంచుతారు. బతుకమ్మల చుట్టూ చేరి, చేతులు తట్టుతూ, లయబద్ధంగా అడుగులు వేస్తూ పాడే పాటలు గాల్లో మారుమోగుతాయి.

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో..' 'చిత్తూ చిత్తూల బొమ్మ ఉయ్యాలో.. శివుని ముద్దుల గుమ్మ ఉయ్యాలో..' అనే పాటల్లో మహిళల కష్టసుఖాలు, పురాణ గాథలు, కుటుంబ బంధాలు, సామాజిక అంశాలు ప్రతిబింబిస్తాయి. ఆబాలగోపాలం ఈ వేడుకలో భాగస్వాములవుతారు. ఆ దృశ్యం చూసేందుకు రెండు కళ్లూ చాలవు. బతుకమ్మ పండుగ వెనుక అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. ఒక కథ ప్రకారం, చోళ రాజుల కాలంలో ధర్మాంగదుడు అనే రాజుకు సంతానం కలగలేదు. అనేక పూజల అనంతరం లక్ష్మీదేవి వారి ఇంట్లో పుత్రికగా జన్మించింది. ఆమెకు చిన్నతనంలోనే అనేక గండాలు ఎదురవడంతో, ఆ బాలికను రక్షించమని మునులు 'బతుకమ్మా' (అంటే 'నువ్వు బతకాలి అమ్మ') అని దీవించారు. అలా ఆ తల్లికి 'బతుకమ్మ' అనే పేరు స్థిరపడింది. మరో పురాణ గాథ ప్రకారం, మహిషాసురుణ్ణి వధించిన తర్వాత అలసిపోయి నిద్రపోయిన జగన్మాత దుర్గాదేవిని, ఆశ్వయుజ పాడ్యమి నాడు భక్తులంతా పూలతో, ప్రార్థనలతో నిద్ర లేపారు. అమ్మవారు బతికి (మేల్కొని) వచ్చిన రోజు కాబట్టి దీనిని 'బతుకమ్మ' అని పిలుస్తారని నమ్ముతారు. తెలంగాణ పోరాటాల చరిత్రలో ఈ పండుగ మహిళల ఐక్యతకు, చైతన్యానికి ఆయుధంగా నిలిచింది. 'బతుకమ్మ' అంటే 'బతికింపజేసే అమ్మ' అని అర్థం. జగన్మాత అయిన గౌరమ్మను ప్రకృతి స్వరూపంగా భావించి ఇక్కడ కొలుస్తారు. పురాణాల ప్రకారం, దక్షయజ్ఞంలో ఆత్మహుతి చేసుకున్న సతీదేవి, మళ్లీ జన్మించాలని కోరుకుంటూ ఇక్కడి లత్వాకరుడు అనే రాజుకు కుమార్తెగా జన్మించిందని, ఆమెను 'బతుకమ్మ' అని దీవించారని ఒక కథనం. అలాగే, కాకతీయుల కాలం నాటినుంచి ఈ పండుగ జరుపుకుంటున్నట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఈ పండుగ గొప్పతనం ఏమిటంటే, ఇక్కడ దేవతామూర్తుల విగ్రహాలను కాకుండా, చేలో పూసే రంగురంగుల అడవి పూలనే దైవంగా భావించి పూజిస్తారు. ఇది మానవునికి, ప్రకృతికి మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని చాటిచెబుతుంది.



బతుకమ్మను పేర్చడం అనేది ఒక గొప్ప కళ. వర్షాకాలం ముగిసి, శరదృతువు ఆరంభమయ్యే వేళలో తెలంగాణ అంతటా తీరొక్క పూలు విరబూస్తాయి. తంగేడు, గునుగు, చామంతి, బంతి, కట్ల, మందార, నందివర్ధనం, గులాబీ వంటి రకరకాల పూలను సేకరిస్తారు. ఒక తాంబూలంలో (పెద్ద పళ్లెం) గునుగు పూలను రంగుల్లో ముంచి, వాటిని వలయాకారంలో, గోపురాకృతిలో (పిరమిడ్ ఆకారంలో) అద్భుతంగా పేరుస్తారు. ఆ పూల అమరికపై భాగంలో పసుపుతో చేసిన 'గౌరమ్మ'ను ప్రతిష్ఠిస్తారు. పసుపు, కుంకుమలతో అలంకరించి, బతుకమ్మను సిద్ధం చేస్తారు. ముఖ్యంగా ఔషధ గుణాలున్న తంగేడు, గునుగు పూలను వాడటం వల్ల పర్యావరణానికి, ఆరోగ్యం కలిగించే శాస్త్రీయ కోణం కూడా ఇందులో దాగి ఉంది.

ఈ పండుగ పూర్తిగా ప్రకృతికి కృతజ్ఞతలు తెలిపే పండుగ. వర్షాకాలంలో చెరువులు నిండి, భూమి పచ్చగా మారి, రకరకాల అడవి పూలు పూస్తాయి. తంగేడు, గునుగు, చామంతి, బంతి, గుమ్మడి, కట్ల, గన్నేరు, బీర పూలను సేకరించి బతుకమ్మను పేరుస్తారు. మహాలయ అమావాస్య (పెత్రామస) రోజున ప్రారంభమయ్యే బతుకమ్మ సంబరాలు తొమ్మిది రోజుల పాటు తొమ్మిది రూపాల్లో సాగుతాయి. ప్రతి రోజు ఒక ప్రత్యేకమైన నైవేద్యాన్ని (సద్దులు) సమర్పిస్తారు. 1. ఎంగిలిపూల బతుకమ్మ: మొదటి రోజు పూలను ముందు రోజే కోసి నీళ్లలో ఉంచుతారు. నైవేద్యంగా నువ్వులు, బియ్యప్పిండి, నూకలు పెడతారు. 2. అటుకుల బతుకమ్మ: రెండో రోజు అటుకులు, బెల్లం నైవేద్యంగా పెడతారు. 3. ముద్దపప్పు బతుకమ్మ: మూ డో రోజు ముద్దపప్పు, పాలు, బెల్లం నైవేద్యం. 4. నానే బియ్యం బతుకమ్మ: నాలుగో రోజు నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి పెడతారు. 5. అట్ల బతుకమ్మ: ఐదో రోజు దోశలు లేదా అట్లను నైవేద్యంగా సమర్పిస్తారు. 6. అలిగిన బతుకమ్మ: ఆరో రోజు ఆశ్వయుజ పంచమి. ఈ రోజు బతుకమ్మను పేర్చరు, పూజించరు (అలిగింది అని నమ్ముతారు). 7. వేపకాయల బతుకమ్మ: ఏడో రోజు బియ్యప్పిండిని వేపకాయల రూపంలో చేసి వేయించి నైవేద్యంగా పెడతారు. 8. వెన్నముద్దల బతుకమ్మ: ఎనిమిదో రోజు వెన్న, నువ్వులు, బెల్లం కలిపి సమర్పిస్తారు. 9. సద్దుల బతుకమ్మ: ఆఖరి రోజు అత్యంత ఘనంగా జరిగే పండుగ. ఆశ్వయుజ అష్టమి (దుర్గాష్టమి) నాడు పెద్ద బతుకమ్మలను పేరుస్తారు. ఐదు రకాల సద్దులు (పెరుగన్నం, చింతపండు పులిహోర, నిమ్మకాయ అన్నం, నువ్వుల అన్నం, కొబ్బరన్నం) చేసి నైవేద్యంగా పెడతారు. సాయంత్రం కాగానే వీధులన్నీ రంగురంగుల బతుకమ్మలతో, ముగ్గులతో కాంతులీనుతాయి. ముత్తైదువులు, యువతులు పట్టుచీరలు, సాంప్రదాయ ఆభరణాలు ధరించి, తాము పేర్చిన బతుకమ్మలను వీధి మధ్యలో ఉంచుతారు. వాటి చుట్టూ తిరుగుతూ, చప్పట్లు కొడుతూ, లయబద్ధంగా పాడే పాటలు లక్ష్మీ, గౌరీ దేవుల కథలను, పల్లె జీవుల కష్టసుఖాలను, కుటుంబ బంధాలను వివరిస్తాయి. వయసుతో నిమిత్తం లేకుండా స్త్రీలంతా ఒకేచోట చేరి ఆనందంగా నృత్యం చేసే దృశ్యం సామాజిక సామరస్యతకు ప్రతీకగా నిలుస్తుంది. అది స్త్రీ శక్తికి ప్రతీక, ఐక్యతకు నిదర్శనం. కులమతాల పట్టింపులు లేకుండా ఊరంతా ఒక్కటై జరుపుకునే సామాజిక సామరస్యత ఈ పండుగలో కనిపిస్తుంది. తెలంగాణ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసిన ఈ రంగుల పూల జాతర, తరతరాల సంప్రదాయ వారసత్వాన్ని గుండెల్లో నింపుతూ నిరంతరం వర్ధిల్లుతూనే ఉంటుంది. ప్రకృతిని ప్రేమిద్దాం, సంస్కృతిని కాపాడుకుందాం అనే గొప్ప సందేశాన్ని బతుకమ్మ పండుగ మనకు అందిస్తోందని ఈ వ్యాసం ద్వారా తెలియజేస్తున్నాను.

# ఎరుపు రంగులోకి భూగోళం.. సూపర్ డూపర్ ఎల్నినో



పసిఫిక్ మహా సముద్రంలో పురుడు పోసుకున్న 'ఎల్ నినో' బ్రహ్మాండంగా రూపాంతరం దాల్చుతోంది. ఇప్పటికే దీని ప్రభావంతో భారత్ సహా దక్షిణాసియాలో నైరుతి రుతుపవనాల కాలంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యాంది. అక్టోబరు నుంచి డిసెంబరు మధ్య ఇది మరింత తీవ్రస్థాయికి చేరుకుంటుందని ఇటీవల ప్రపంచ వాతావరణ సంస్థ హెచ్చరించింది. కాగా, అంతర్జాతీయ వాతావరణ నిపుణులు అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ.. 'సూపర్ ఎల్ నినో' దెబ్బకు భూగోళం మొత్తం ఎర్రగా మారిపోతుందని నిపుణులు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనంత తీవ్రస్థాయికి చేరుకోబోతున్న ఎల్ నినో ప్రభావంపై ప్రపంచవ్యాప్తంగా వాతావరణ నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 1950 తర్వాతి నమోదులరో అత్యంత బలమైన వాతావరణ పరిణామాలలో ఇది ఒకటని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మానవ తప్పిదాల వల్ల పెరుగుతున్న వాతావరణ మార్పులు, తీవ్రతను ఈ ఎల్ నినో మరింత పెంచుతుందని ప్రపంచ వాతావరణ సంస్థ వెల్లడించింది. పసిఫిక్ మహాసముద్రం అంతర్భాగంలో దాగున్న అపార ఉష్ణోగ్రతలు బయటకు విడుదల కావడం వల్ల భూగోళంలో అత్యధిక భాగం అసాధారణమైన వేడిని అనుభవించనున్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు. 'నియర్స్' మా ఐరోపా అంతర్జాతీయ వాతావరణ నిపుణుడు మొత్తం భూగోళానికి సంబంధించిన క్లైమేట్ మ్యాప్‌ను సోషల్ మీడియా వేదిక ఎక్స్ (ట్విట్టర్)లో పంచుకుంటూ.. భూగోళం అంతా దాదాపుగా ఎరుపు రంగులోకి (తీవ్రమైన వేడికి సూచికగా) మారిపోయిందని పేర్కొన్నాడు. "అంతటా పెరిగిన పరిణామంలో ఉష్ణోగ్రతలను పసిగట్టేలా పెంచుతూ ఈ ఎల్ నినో శీతాకాలంలో కూడా తన గరిష్ఠ ప్రభావాన్ని చూపిస్తోంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ ఎల్ నినో తీవ్రత వచ్చే ఏడాది శీతాకాలం వరకు కొనసాగుతుందన్న యూ అంచనాతో ఆయన కూడా ఏకీభవించాడు. 'మార్' అత్యున్నత తీర పోషకాహారి స్పందిస్తూ.. "ఈ ఏడాది ఎల్ నినో తీవ్రతలు రికార్డులను కొల్ల గొట్టేలా చేరుకుంటాయి.. నినో 3.4 ప్రాంతంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2.1 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా నమోదుయ్యాయి. ఇది ఇప్పటివరకు నమోదైన ఏ ఇతర ఎల్ నినో పరిమాణం కంటే కూడా అత్యధికం" అని పేర్కొన్నారు. రియోడ్ సెల్యూస్త అనే మరో నిపుణుడు ఈ పరిణామాన్ని "సూపర్-డూపర్ ఎల్ నినో" గా అభివర్ణించారు. ప్రపంచ వాతావరణ సంస్థ గణాంకాల ప్రకారం.. 1950ల నాటి నుంచే శతాబ్దంలో అత్యధిక భాగంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే చాలా ఎక్కువగా నమోదయ్యి ఉందనేది స్పష్టం చేసింది. సమగ్రంగా ఎల్ నినో తీవ్రతపై పరిశోధన చేస్తూ, తూర్పు ఉష్ణమండల పసిఫిక్ మహాసముద్రంలో అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే కేవలం స్కేలులో 2.7 డిగ్రీల సెల్సియస్ (6.7 డిగ్రీల ఫారెన్‌హీట్) ఎక్కువగా నమోదయ్యి ఉందనేది నిపుణులు చెప్పారు. సాధారణంగా ఎల్ నినో అనేది సహజంగా సంభవించే 'ఎల్ నినో-సౌత్ ఓసిలేషన్' చక్రంలో భాగమైన ఒక వేడి దశ. ఇది ప్రపంచ వాతావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ప్రతీ రెండు నుంచి ఏడేళ్లకు ఒకసారి సంభవించే ఈ వాతావరణ మార్పుల వల్ల ప్రపంచ ఉష్ణోగ్రతలు పెరగడమే కాకుండా, పర్యావరణ వ్యవస్థలు దెబ్బతింటాయి. దీనివల్ల కొన్ని ప్రాంతాల్లో తీవ్ర కరువు కాలాలు, మరికొన్ని ప్రాంతాల్లో తుఫానులు, భారీ వర్షాలు సంభవిస్తాయి. సరిహద్దులు దాటుతున్న వర్ష ఉష్ణోగ్రతల వలన, కొండచరియలు విరిగిపడటం, తీవ్రమైన తుపానులు రావడం, విపరీతమైన వరదలు, జీవ హాని ప్రమాదాలు చాలా ఎక్కువగా ఉంటాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. పసిఫిక్ తీరాలను మంచే గ్రాండ్ ను కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్, ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కోనున్నడు. 'తీవ్రతాంఫ ముందస్తు జాగ్రత్తల' భాగంగా గత నెలలోనే రాష్ట్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. సమీప కాలంలో భూగోళంపటై నిరంతర వైపు నుంచి ఉష్ణోగ్రత కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అసాధారణమైన వేడిని అనుభవించడమే, ఎల్ నినో పరిస్థితులు, అంతర్జాతీయ పరిణామ ధోరణి, తీవ్ర మార్పులను దీనికి కారణమవుతున్నాయని చెప్పారు. ద్రవ్యోల్బణం పెరిగిపోతే ఆహార విభాగంలోని పలు కమోడిటీల ధరల్లో కూడా ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తోంది. కోర్ ప్రోత్సాహకం చేయడం, సిపిఐ ద్రవ్యోల్బణంలోని మినహాయింపుల ధరలు తగ్గడం చూస్తే ద్రవ్యోల్బణం ఒకటీ రెండు విడతలకు పరిమితం కాకుండా విస్తృతంగా మళ్లీ కొలి సంకేతాలు కనిపిస్తున్నాయని ఆర్బీఐ తెలిపింది. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని 2026-27లో సీపీఐ ద్రవ్యోల్బణం 5.2 శాతంగా ఉండొచ్చని ఆర్‌బీఐ అంచనా వేసింది. 2025 గ్రామీణంలో 4.9 శాతం, మూడో త్రైమాసికంలో 5.0 శాతం, నాలుగో త్రైమాసికంలో 5.7 శాతంగా ఉండొచ్చని తెలిపింది. 2027-28 తొలి త్రైమాసికంలో ద్రవ్యోల్బణం 5.6 శాతంగా ఉండొచ్చని అంచనా వేసింది, దీనికి సంబంధించిన వివరాలు కూడా ఇప్పుడిప్పుడే సమీపంగా ఉన్నాయని పేర్కొంది. 2026-27 మొత్తం సువత్సరానికి లోక్ ద్రవ్యోల్బణం 4.4 శాతంగా ఉంటుందని ఆర్బీఐ అంచనా వేసింది. అమెరికాలోని ఆరు రాష్ట్రాలు ఈ శీతాకాలంలో అత్యంత తీవ్రమైన వర్షపాతం, భారీ వరదపాతాన్ని ఎదుర్కోనున్నాయి. కాలిఫోర్నియాతో పాటు నెవాడా, ఉతా, కొలరాడో, న్యూ మెక్సికో, అరిజోనా రాష్ట్రాలపై ఈ ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని వాతావరణ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ రాష్ట్రాల్లోని పర్వత ప్రాంతాలు, ఎత్తైన ప్రాంతాల్లో సగటు కంటే చాలా ఎక్కువగా మంచుకురిసే అవకాశం ఉందని తెలిపారు. యూనివర్సిటీ ఆఫ్ బార్సిలోనా క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్ పరిశోధకులు ఈ సంచలనాత్మక వివరాలు వెల్లడించారు... ఈ ఏడాది వచ్చిన ఈ 'సూపర్-ఎల్ నినో' కారణంగా జూన్ నుంచి ఫిబ్రవరి 2027 మధ్య కాలంలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1,51,000 మందికి పైగా మరణించే ప్రమాదం ఉందని

# అగ్రిగోల్డ్ బాధితులకు మరో అవకాశం!

**నందికొట్కూరు, ( డ్రీమ్ టైమ్స్)**
అగ్రిగోల్డ్ బాధితులకు తమ వివరాల నమోదు కోసం మరో అవకాశం కల్పించారు. ఈ నెల 12, 13 తేదీల్లో కర్నూలులో బాండ్ల పరిశీలన, నమోదు ప్రక్రియ నిర్వహించనున్నట్లు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, మిడుతూరు ఎస్సై ఓబులేసు, ముచ్చుమర్రి ఎస్సై నరేంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు జిల్లా మిడుతూరు మండలం, నంద్యాల జిల్లా పగిద్యాల మండలాలకు చెందిన బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



**కర్నూలులో నమోదు కేంద్రం..**
కర్నూలు నగరంలోని రామలింగేశ్వర నగర్‌లో ఏపీ టూరిజం హోటల్ సమీపాన ఉన్న ప్రాంతీయ సీఐడీ కార్యాలయ ఆవరణలో ఈ ప్రక్రియ నిర్వహించనున్నారు. రెండు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బాండ్ల పరిశీలన, వివరాల నమోదు చేపడతారు. బాధితులు, డిపాజిటర్లు, నామినీలు, చట్టబద్ధ వారసులు, ఏజెంట్లు నిర్ణీత తేదీల్లో అవసరమైన పత్రాలతో హాజరుకావాలని పోలీసులు కోరారు.

**తీసుకెళ్లాల్సిన పత్రాలివే..**
నమోదు కోసం వచ్చే బాధితులు ఒరిజినల్ అగ్రిగోల్డ్ బాండ్‌తో పాటు దానిపై స్వీయ ధ్రువీకరణ చేసిన కలర్ జిరాక్స్, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్, ఆధార్ కార్డు లేదా ఓటరు గుర్తింపు కార్డు లేదా రేషన్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్ తీసుకురావాలి. తమ పరిస్థితికి వర్తించే ఇతర పత్రాలను కూడా సిద్ధం చేసుకోవాలి. డిపాజిటర్ మరణించిన సందర్భాల్లో డెత్ సర్టిఫికెట్, సంబంధాన్ని నిర్ధారించే పత్రాలు లేదా కుటుంబ ధ్రువీకరణ పత్రం, అవసరాన్ని బట్టి అథరైజేషన్ పత్రం లేదా అఫిడవిట్, పాస్‌పోర్టు సైజు ఫొటోను వెంట తీసుకురావాలని సూచించారు.

**ఒరిజినల్ బాండ్ అప్పగించాల్సిన అవసరం లేదు**
బాధితులు తమ ఒరిజినల్ అగ్రిగోల్డ్ బాండ్‌ను అధికారులకు అప్పగించాల్సిన అవసరం లేదని పోలీసులు స్పష్టం చేశారు. పరిశీలన కోసం బాండ్‌ను చూపించి, అవసరమైన పత్రాల ప్రతులను సమర్పించాలని తెలిపారు. పరిశీలన అనంతరం సమర్పించిన పత్రాల ప్రతులకు ధ్రువీకరణ రసీదు అందజేస్తారని పేర్కొన్నారు. అగ్రిగోల్డ్‌లో డిపాజిట్లు చేసి తమ సొమ్ము కోసం ఎదురుచూస్తున్న మిడుతూరు, పగిద్యాల మండలాల బాధితులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, నిర్ణీత తేదీలు, సమయాల్లో కర్నూలులోని నమోదు కేంద్రానికి చేరుకుని ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్సైలు ఓబులేసు, నరేంద్ర కోరారు.

# జైలు నుంచి ఎమ్మెల్యే విరుపాక్షి విడుదల...

**-69 రోజుల తర్వాత బయటకు..**
**- వైసీపీ శ్రేణుల ఘన స్వాగతం**
**-టీడీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శ**

కర్నూలు బ్యూరో, ( డ్రీమ్ టైమ్స్)
ఆలూరు ఎమ్మెల్యే బూసినె విరుపాక్షి కర్నూలు జిల్లా జైలు నుంచి శనివారం విడుదలయ్యారు. సంగాల, నెమకల్లు గ్రామాల్లో ఆగస్టు 2న వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించి టీడీపీ కార్యకర్తలు పెట్టిన కేసులో ఆయన 69 రోజులుగా రిమాండ్ ఖైదీగా జైలులో ఉన్నారు. రాష్ట్ర హైకోర్టు గురువారం బెయిల్ మంజూరు చేసినప్పటికీ, కొన్ని సాంకేతిక కారణాలతో శుక్రవారం విడుదల కాలేకపోయారు. బెయిల్‌కు సంబంధించిన అన్ని పత్రాలను శనివారం ఉదయం జైలు అధికారులకు సమర్పించడంతో ఆయన విడుదలకు మార్గం సుగమమైంది. జిల్లా జైలు నుంచి బయటకు వచ్చిన ఎమ్మెల్యే విరుపాక్షికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.



వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, పార్టీ నాయకులు సుభాష్ చంద్రబోస్, కరుణాకర్‌రెడ్డితో పాటు పలువురు నేతలు జైలు వద్దకు చేరుకుని ఆయనను అభినందించారు. 69 రోజుల తర్వాత తమ నాయకుడు విడుదల కావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది.

**అక్రమ కేసులకు భయపడేది లేదు...**
ఈ సందర్భంగా జైలు బయట ఎమ్మెల్యే విరుపాక్షి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం, ప్రజల తరఫున మాట్లాడితే సహించలేక అక్రమ కేసులు పెడుతోందని విమర్శించారు. ఇలాంటి కేసులకు వైసీపీ భయపడబోదని స్పష్టం చేశారు. తనతో పాటు పార్టీ కార్యకర్తలు కేసుల్లో చిక్కుకుని జైలులో ఉన్న సమయంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారని విరుపాక్షి తెలిపారు. ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. జైలులో ఉన్న సమయంలో తనకు, తన కుటుంబ సభ్యులకు, పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గెస్ట్‌హౌస్‌పై కర్ణాటకకు టీటీడీ వార్నింగ్..

**- స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిక**
**-తిరుమల గెస్ట్‌హౌస్‌పై కర్ణాటక ప్రభుత్వంతో టీటీడీకి వివాదం**
**-పవిత్ర స్థలాన్ని వ్యాపార కేంద్రంగా మార్చాలని చూస్తున్నారని ఆరోపణ**
**-నిర్ణయం వెనక్కి తీసుకోకుంటే గెస్ట్‌హౌస్‌ను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిక**

**తిరుమల,ఏపీ బ్యూరో, ( డ్రీమ్ టైమ్స్)**



తిరుమలలోని కర్ణాటక ప్రభుత్వ గెస్ట్‌హౌస్ వ్యవహారంపై టీటీడీ తీవ్రంగా స్పందించింది. వివాదాస్పద నిర్ణయాన్ని కర్ణాటక సర్కార్ వెనక్కి తీసుకోకపోతే, ఆ గెస్ట్‌హౌస్‌ను స్వాధీనం చేసుకుంటామని టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు. పవిత్ర పుణ్యక్షేత్రాన్ని వ్యాపార కేంద్రంగా మార్చేందుకు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, తిరుమల కొండ, సప్తగిరులు మొత్తం శ్రీ వేంకటేశ్వర స్వామికే సొంతమని, ఇతరులకు కేటాయించే హక్కు ఏ ప్రభుత్వానికీ లేదని స్పష్టం చేశారు. గతంలో మైసూరు మహారాజుకు టీటీడీ 7.5 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, దానిపై కర్ణాటక ప్రభుత్వం గెస్ట్‌హౌస్ నిర్మించుకుందని గుర్తుచేశారు.

**ఆ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి**
ఇటీవల కర్ణాటక కేబినెట్ ఈ గెస్ట్‌హౌస్‌ను తమ రాష్ట్ర పర్యాటక శాఖకు అప్పగించాలని నిర్ణయించిందని, ఈ నిర్ణయం వెనుక ఓ కాంగ్రెస్ మాజీ కేంద్ర మంత్రి హస్తం ఉందని భానుప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. కర్ణాటక ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలోనే వారికి నోటీసులు పంపుతామని, స్పందించకపోతే గెస్ట్‌హౌస్‌ను టీటీడీ ఆధీనంలోకి తీసుకుంటుందని తేల్చిచెప్పారు.

# బొత్స మేనల్లుడు మజ్జి శ్రీనుకి కీలక బాధ్యతలు అప్పగించిన చంద్రబాబు

**-అరకు పార్లమెంట్ టీడీపీ పరిశీలకుడిగా చిన్న శ్రీను నియామకం**
**-వైసీపీ నుంచి చేరిన నెలరోజులకే కీలక బాధ్యతలు అప్పగింత**
**-పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానన్న శ్రీను**

**అమరావతి, ( డ్రీమ్ టైమ్స్)**



వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు, విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)కు తెలుగుదేశం పార్టీలో కీలక బాధ్యతలు దక్కాయి. అరకు పార్లమెంట్ నియోజకవర్గానికి పార్టీ పరిశీలకుడిగా ఆయన్ను నియమిస్తూ టీడీపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

**ఇటీవలే వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన చిన్న శ్రీను**
ఇటీవలే వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన చిన్న శ్రీనుకు నెల రోజుల్లోనే ఇంతటి ముఖ్యమైన బాధ్యతను అప్పగించడం ఉత్తరాంధ్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గిరిజన ప్రాబల్యం అధికంగా ఉన్న అరకు పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో పార్టీని బలోపేతం చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేయడమే లక్ష్యంగా ఈ నియామకం జరిపినట్లు తెలుస్తోంది.

**పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేలా కృషి చేస్తా**
ఈ నియామకంపై చిన్న శ్రీను స్పందిస్తూ... చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతోనే తాను టీడీపీలో చేరానని తెలిపారు. అరకు ప్రాంతంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. స్థానిక నేతలు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ, పార్టీ శ్రేణులతో కలిసి ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని ఆయన వివరించారు

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**- డీఎస్పీ శ్రీనివాసరావు**

**నల్లగొండ ( డ్రీమ్ టైమ్స్)**
నల్లగొండ జిల్లాలో వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు శనివారం తెలిపారు. దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో జరిగిన ప్రెస్ మీట్ లో డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వనపర్తి, హైదరాబాద్ కు చెందిన నలుగురు దొంగలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి సుమారు రూ. 21 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు, సెల్ ఫోన్లు, బైకులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితులు రెక్కీ నిర్వహించి తాళం




వేసి ఉన్న ఇళ్లలో, రద్దీగా ఉన్న బస్టాండ్లలో, బ్యాంకుల వద్ద ఎవరు డబ్బులు డ్రా చేస్తున్నారు దొంగలు నిగా వేసి చోరీలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈ ముఠాపై మర్రిగూడ, చింతపల్లి, గుర్రంపోడు, దేవరకొండ, కనగల్, నకిరేకల్ పోలీస్ స్టేషన్లలో 9 కేసులు నమోదైనట్లు తెలిపారు. పట్టుబడిన నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్ కు తరలించామని, డీఎస్పీ తెలిపారు. చోరీల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇళ్లకు తాళం వేసి వెళ్లేటప్పుడు ప్రజలు, ప్రయాణికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# అదనపు బస్సు సౌకర్యం కల్పించండి.

**ప్రయాణికుల ఆవేదన.**





**గోస్పాడు.( డ్రీమ్ టైమ్స్)**
నంద్యాల నుండి (వయ)శిరివెళ్ల మీదుగా యాల్లూరికి అదనపు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఒక బస్సును మాత్రమే నంద్యాల నుండిశిరివెళ్ల మీదుగా బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది.బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల నుండి శిరివెళ్ల మీదుగా యాల్లూరికి ఒకే బస్సు ఉండడం వల్ల అదే రావడం పోవడం జరుగుతుంది మరల వెరే బస్సు సౌకర్యము లేకపోవడంతో గంటలకొద్దీ నిలబడాల్సి వస్తుందని అంటున్నారు. వీరారెడ్డి పల్లె కోటపాడు యాల్లూరు కు వెళ్లే ప్రయాణికులు ఆటోలకు ప్రయాణించాల్సిన అవసరం ఉంటుందని, వారు కూడా ఆటో లో ప్రయాణికులు ఆటో కెపాసిటీ కన్నా ఎక్కువ మంది ఎక్కించుకొని ఆటోలో వెళ్లడం జరుగుతుంది ఆటోలో వెళ్లాలన్న ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంద ని అంటున్నారు. అలాగే యల్లూరు లో 30 పడకలప్రభుత్వ ఆసుపత్రి నిర్మించబడడంతో అక్కడికి పోవటానికి ప్రజలు బస్సు సౌకర్యం రోడ్డు మార్గం సకలంగా లేకపోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ప్రయాణికుల కష్టాలను తొలగించేందుకు అదనపు బస్సుల ను వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# నందికొట్కూరులో ఎస్ఐఎస్ 2026 పై సమీక్ష

**-ఫారం 6,7,8 లపై ఆరా!**
**-ఓటర్ జాబితాలో నిర్లక్ష్యం వద్దు..**
**-నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు రోల్ అబ్జర్వర్ ప్రశాంతి ఐ.ఏ.ఎస్ హెచ్చరిక!**
**-136నందికొట్కూరు నియోజకవర్గంలో 6 మండలాల అధికారులతో కీలక భేటీ**



**నందికొట్కూరు,( డ్రీమ్ టైమ్స్)**
ఎస్ఐఆర్. 2026 లో భాగంగా శనివారం 136 నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎస్.సి పరిధిలో ఎన్నికల రోల్ అబ్జర్వర్ ప్రశాంతి ఐ.ఏ.ఎస్. సమీక్ష సమావేశం నిర్వహించారు. నందికొట్కూరు పట్టణంలో స్టేట్ గెస్ట్ హౌస్ లో వివిధ శాఖల అధికారులతో ఈ సమీక్షలో ఈ.ఆర్.ఓ. శ్రీ సి. వెంకట శివ ఆర్.డి.ఓ.ఆత్మకూరు ఏ.ఈ.ఆర్.ఓ.లు బి. శ్రీనివాసులు చంద్రశేఖర్ నాయక్ శివరాముడు పగిద్యాల శ్రీనివాసులు సుభద్ర పాములపాడు ఉమారాణి మరియు ఎన్నికల సిబ్బంది సూపర్ వైజర్లు బి.ఎల్.ఓ.లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్.ఐ.ఆర్. 2026 లో వచ్చిన ఫారం 6 ఫారం7 ఫారం8 దరఖాస్తులను అబ్జర్వర్ క్షుణ్ణంగా పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు.ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో ఎవరైనా నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని ఎన్నికల రోల్ అబ్జర్వర్ ప్రశాంతి ఐ.ఏ.ఎస్. స్పష్టం చేశారు. బి.ఎల్.ఓ.లు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేయాలని ఆదేశించారు.

# గుండెపోటుతో మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ కుమారుడు కిరణ్ మృతి..

**కర్నూలు బ్యూరో, ( డ్రీమ్ టైమ్స్)**



కర్నూలు మాజీ ఎమ్మెల్యే, సీపీఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు ఎంఏ గఫూర్ కుమారుడు కిరణ్ (41) అమెరికాలో మృతిచెందారు. కాలిఫోర్నియాలో నివాసం ఉంటున్న కిరణ్‌కు ఈ నెల 2న స్ట్రోక్ రావడంతో ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో మరోసారి స్ట్రోక్ రావడంతో శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు.కిరణ్ మద్రాస్ ఐఐటీలో బీటెక్ పూర్తి చేశారు. అనంతరం ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. ఆయన మృతి వార్తతో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. ఎంఏ గఫూర్ కర్నూలులో నివాసం ఉంటున్నారు. కిరణ్ తల్లి పి.నిర్మల ఐద్వా సీనియర్ నాయకురాలిగా, మాజీ కార్పొరేటర్‌గా సేవలందించారు. కుమారుడు మృతిచెందిన విషయం తెలుసుకున్న సీపీఎం నాయకులు, కార్యకర్తలు గఫూర్ నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కిరణ్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

## ఆర్జి త్రీ,ఏపీఏ ఏరియాలో పర్యటించిన ప్రొఫెసర్ డాక్టర్ సుదీప్త ముఖోపాధ్యాయ






**రామగిరి,( డ్రీమ్ టైమ్స్)**
సింగరేణి రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో శనివారం పశ్చిమ బెంగాల్ చెందిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుండి సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ సుదీప్త ముఖోపాధ్యాయ పర్యటించారు. ముందుగా జిఎం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ తోపాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తదుపరి జిఎం కార్యాలయం నందు మొక్కను నాటారు. ఈ సమావేశంలో రామగుండం కోల్ మైన్ కు సంబంధించి,పర్యావరణ పరంగా తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏరియాలో పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి వారికి వివరించారు. అనంతరం రామగుండం కోల్ మైన్ క్లోజర్ యాక్టివిటీస్ క్రింద ఉన్న ఓసిపి-1,ఓసిపి-2 ఉపరితల గనుల తో పాటు ఏ ఎల్ పి,జిడికే 10 ఇంక్లైన్,వకీల్ పల్లి గనులను సందర్శించి నాటిన మొక్కలను,గనుల ఆవరణలో పర్యావరణ పరంగా తీసుకుంటున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరంగా ఉపరితల గనులలో, గనుల ఆవరణలో చేపడుతున్న పనులు బాగున్నాయని,మున్ముందు ఇలాగే కొనసాగించాలని,పర్యావరణాన్ని కాపాడడానికి తగిన చర్యలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం ఎం.రామ్మోహన్,ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్,మేనేజర్లు రావుల పాపయ్య, భరత్ కుమార్,పర్యావరణ అధికారులు కిషన్,ప్రశాంత్ జీవన్,కార్పొరేట్ పర్యావరణ విభాగం అధికారులు రవీంద్రనాథ్, తిరుపతి,శంకర్ తోపాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమతుల్యమైన వ్యాపారం - సంతృప్తికరమైన జీవితం

**-నేడు బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో వ్యాపార వాణిజ్య వర్గాల సమావేశం.**




**( డ్రీమ్ టైమ్స్) ,కరీంనగర్; అక్టోబర్ 10:**
ప్రస్తుత ఆధునిక సమాజంలో వివిధ వృత్తులలో పని చేస్తున్న వ్యక్తులు మానసిక సంఘర్షణల మధ్య జీవితాలు గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం స్థానిక సేవాకేంద్రం నిర్వాహకులు బి.కె విజయలక్ష్మి, బి కే మనీషా,
ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిట్టిమల్ల శ్రీనివాస్ అన్నారు. ప్రతి వ్యక్తి మానసిక ప్రశాంతతతో ఉన్నప్పుడే ఆయా రంగాలలో వారు రాణించేందుకు వీలు కలుగుతుందన్నారు. స్థానిక కిసాన్ నగర్ లోని మైత్రి కన్వెన్షన్ లో ఆదివారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సౌజన్యంతో 'సమతుల్యమైన వ్యాపారం - సంతృప్తికరమైన జీవితం"అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం స్థానిక బ్రహ్మకుమారిస్ కేంద్రంలో సంబంధిత వివరాలను విలేకరులకు వెల్లడించారు. బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలోని రాజయోగ ఫౌండేషన్ ద్వారా వివిధ వృత్తులలో ఉన్న వారికి మానసిక ఒత్తిళ్ళను తగ్గించుకొనే కార్యక్రమాలు అనేకం నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అందులో భాగంగానే కరీంనగర్ పట్టణంలోని వ్యాపార, వాణిజ్య వర్గాల వారికోసం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశం మధ్యాహ్నం 2.30 గంటల వరకు జరుగుతుందన్నారు. "వ్యాపారం లో విజయం మరియు సంతృప్తికరమైన జీవితం " రెండు కలిసి ఎదగ గలవా? అనే అంశంపై బిజినెస్ వింగ్ నేషనల్ కోఆర్డినేటర్ బ్రహ్మకుమారి దీప వ్యాపార వాణిజ వర్గాలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్, మేయర్ కోలగాని శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొని మార్గ దర్శనం చేయనున్నారని తెలిపారు.

## పంటలను కాపాడేందుకు ఎస్సారెస్పీ నీరు విడుదల

-ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్



**రామగిరి,అక్టోబర్ 10,( డ్రీమ్ టైమ్స్)**
వర్షాకాల పంటలను కాపాడేందుకు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుంచి శనివారం నీటిని విడుదల చేసినట్లు రామగిరి మండలం తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ తెలిపారు. రేవెల్లి డిస్ట్రిబ్యూటరీ ద్వారా డీ-86,డీ-83 కాలువలతో సోమవారం వరకు పంటలకు నీరందుతుందన్నారు. పంటలు చేతికొచ్చే వరకు కృషి చేస్తామని,రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నీటి విడుదలకు సహకరించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణి లాభాల్లో 36 శాతం వాటా వెంటనే చెల్లించాలి - సీఐటీయూ

**రామగిరి,అక్టోబర్ 10,( డ్రీమ్ టైమ్స్)**
గత ఆర్థిక సంవత్సరం పూర్తయి ఆరు నెలలు గడుస్తున్నా లాభాలు ప్రకటించకుండా కాలయాపన చేస్తుండటంపై మరియు ఇతర సమస్యలపై శనివారం రామగుండం-2 ఏరియాలో సీఐటీయూ ఆధ్వర్యంలో అన్ని డిపార్ట్‌మెంట్ల వారీగా ప్లకార్డులతో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ,సింగరేణి కార్మికులు
ప్రాణాలను పణంగా పెట్టి వెలికితీస్తున్న బొగ్గు సొమ్మును అనుభవిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై సీఐటీయూగా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ,రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంఘమైన ఐఎన్టియుసి మౌనం ఎందుకని ఇట్టి దిగజారిన తీరుపై నిలదీస్తూ,సంస్థకు ఉత్పత్తి పెరిగినప్పుడు,రికార్డు స్థాయిలో బొగ్గు తీస్తున్నప్పుడు ఇన్సెంటివ్‌లు ఎటుపోయాయని, ప్లేడే పీహెచ్‌డీల పైన నిబంధనలను ఎత్తివేసి పూర్తిస్థాయిలో ఇస్తామని హామీను మరిచారని విమర్శించారు. కొత్త డంపర్లు,డోజర్లు,డ్రిల్ మిషనరీలు మరియు మిషనరీ మెయింటెనెన్స్ వ్యానులు కొనుగోలు చేయకుండా కార్మికులు పని చేయడం లేదని అబండాలు మోపడం సరికాదని హెచ్చరించారు. సేఫ్టీ మీటింగ్‌లు పెడుతున్నారు సరే,మరి ఆ సేఫ్టీ మినిట్స్ నోటీస్ బోర్డులపై ఎందుకు పెట్టడం లేదని నిలదీశారు. కార్మికుల భద్రతను గాలికొదిలేసి,ప్రశ్నిస్తే మొద్దునిద్ర పోయే ఇట్టి గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలకు, ప్రభుత్వానికి కార్మికుల గోడు పట్టడం లేదని మండిపడ్డారు. సీఎం పిఎఫ్ బ్యాలెన్స్‌లు అప్‌డేట్ చేయట్లేదని,చిట్టీలు ఇవ్వట్లేదని, కార్మికులు తమ నెత్తురు మరిగించి సంపాదించుకున్న డబ్బుల కోసం పోరాడాల్సి వస్తోందని తెలియజేశారు. రాష్ట్ర



ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన రూ.56,000 కోట్ల బకాయిలను వెంటనే కక్కిస్తేనే,ఆ డబ్బులతో కొత్త మిషనరీ,రక్షణ పరికరాలు, నాణ్యమైన బూట్లు,హెల్మెట్లు కొనుగోలు చేయడానికి వీలవుతుందని,లేదంటే కార్మికులే సొంత డబ్బులతో కొనుక్కునే దుస్థితి తీసుకువచ్చారని ధ్వజమెత్తారు. గుర్తింపు,ప్రాథమిక సంఘాల వైఖరి మానుకోవాలని,కార్మికుల హక్కులను తాకట్టు పెడుతున్న ఈ సంఘాల తీరును సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఒకవైపు లేబర్ కోడ్స్‌తో కార్మిక సంఘాలను, కార్మికులను ప్రశ్నార్థకంగా మారుస్తున్నటువంటి తరుణంలో సంస్థలను కాపాడాల్సిన కార్మిక సంఘాలే సంస్థ ఉనికిని ప్రశ్నార్థకంగా చేస్తూ,కార్మికుల హక్కులను హరిస్తున్నాయని మండిపడ్డారు. కేవలం పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మాత్రమే లేబర్ కోడ్స్‌ను పూర్తిస్థాయిలో వ్యతిరేకించారని,మన తెలంగాణ గడ్డపై మాత్రం అవే లేబర్ కోడ్‌లను పరోక్షంగా అమలు చేస్తూ కార్మికుల ఉసురు పోసుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను కాలరాసే ఈ కుట్రలను తిప్పికొట్టడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కదలిరావాలని పిలుపునిచ్చారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరాటాలు చేయాలని కోరుతూ,?గత ఆర్థిక సంవత్సర లాభాలను తక్షణమే ప్రకటించి,కార్మికులకు రావాల్సిన 36% లాభాల వాటాను వెంటనే చెల్లించాలని,?రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన రూ.56,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, సేఫ్టీ కమిటీ మీటింగ్ మినిట్స్‌ను నోటీస్ బోర్డులపై ప్రదర్శించాలని,పి ఎం ఇ పేరుతో మెడికల్ బోర్డుల వేధింపుల సర్క్యులర్‌లను రద్దు చేసి,గతంలో మాదిరిగా కొనసాగించాలని,150 మస్టర్ల నిబంధనకు సంబంధించిన సర్క్యులర్‌ను రద్దు చేయాలని,ఐ ఈ డి నిబంధనల ప్రకారం అన్ని ఖాళీలను భర్తీ చేయాలని సి ఎం పి ఎఫ్ బ్యాలెన్స్‌లను వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసి చిట్టీలు అందించాలని నాణ్యమైన సేఫ్టీ పరికరాలు,బూట్లు సరఫరా చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం,యాజమాన్యం ఇప్పటికైనా కళ్లు తెరిచి కార్మికుల డిమాండ్లను పరిష్కరించకపోతే,రాబోయే రోజుల్లో కార్మిక లోకం తిరగబడి తగిన మూల్యం చెల్లించుకునేలా చేస్తుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఓసిపి-3 పిట్ సెక్రటరీ రాంప్రసాద్,అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు వినేష్,సాంబరావు, రాజేందర్,భూమయ్య మరియు ఇతర డిపార్టుమెంట్లలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులోకి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**బచ్చన్నపేట అక్టోబర్ 09( డ్రీమ్ టైమ్స్)**
రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా కొనుగోలు చేసి, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు. ఈ మేరకు బచ్చన్నపేట మండలంలోని బచ్చన్నపేట, చిన్నరామచర్ల, పోచన్నపేట గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం కుమారస్వామి, బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు, తమ్మడపల్లి సర్పంచ్ బేజారి సిద్ధులు, పోచన్నపేట సర్పంచ్ ఫిరోజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, కొనుగోళ్లలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలి రైతులు కొనుగోలు



కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే సమయంలో తేమ శాతంతో పాటు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కేంద్ర నిర్వాహకులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించాలి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియ



సజావుగా జరిగేలా నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏలు సంతోష, లావణ్య, గ్రామ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**( డ్రీమ్ టైమ్స్) మంథని, అక్టోబర్ 10**
మంథని పట్టణంలోని మహాలక్ష్మి దేవాలయంలో స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సరం ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి రోజున ఈనెల 11 ఆదివారం నుండి శరన్నవరాత్రి ఉత్సవములు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈనెల 11 ఆదివారం నుండి అక్టోబర్ 20 మంగళవారం వరకు ఈ ఉత్సవాలు నిర్వహించబడతాయి. ప్రారంభం రోజున అమ్మవారి ఆలయంలో ఉదయం 6 గంటలకు అఖండ దీపారాధన, పుణ్యా వాచనము, 7 గంటల 45 నిమిషములకు కలశ స్థాపన, 9 గంటలకు నాద బ్రహ్మ సప్తాహ దీక్ష, 17వ తేదీ శనివారం రాత్రి 9 గంటలకు చక్రిభజన, 18 వ తేది ఆదివారం రోజున గోపాల కాలువలు నిర్వహిస్తారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో కోలాటంతో ఊరేగింపు కొనసాగుతుంది. రాత్రి 9 గంటలకు భజన, లలిత, దుర్గా జననము, పవళింపు సేవ, ఆశీర్వచనము కార్యక్రమములు నిర్వహిస్తారు. అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు వివిధ దేవతా స్వరూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు జరపడం ఒక సాంప్రదాయం. ఆధ్యాత్మికత భావమును ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవడానికి ఈ నవరాత్రి ఉత్సవాలు ఎంతో దోహదం చేస్తాయి. మానవత్వం నుండి దివ్యత్వానికి చేరుకోవడమే ఆధ్యాత్మికము. ఇది మానవ హృదయాన్ని వికసింపజేస్తుంది. అలాగే ఈ నవరాత్రుల్లో దీక్ష చేపట్టిన వారికి అమ్మవారు సచ్చిదానందాన్ని ప్రసాదిస్తుంది. ఈ సమయంలో మనసును గ్రహించుకొని దృష్టిని అంతర్ముఖం చేస్తే మనిషి ఆత్మ జ్ఞాన సంపన్నుడిగా మారుతాడని శాస్త్రాల్లో చెప్పబడింది. కోరికలతో నిండిన మనసే దుఃఖానికి కారణం. అలాగే అజ్ఞానానికి మూలం దాని నుండి బయటపడడానికి నవరాత్రి



ఉత్సవాల్లో అమ్మవారిని మనసారా కొలిస్తే మానవులు ఆత్మ జ్ఞానాన్ని సంపాదించుకోగలుగుతారు. మొదటి రోజు దుర్గా దేవి అలంకరణ, 2వ రోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణ, 3వరోజు గాయత్రీ దేవి అలంకరణ, 4వ రోజు అన్నపూర్ణాదేవి అలంకరణ, 5వ రోజు కాత్యాయని దేవి అలంకరణ, 6వ రోజు లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణ, 7వ రోజు మహాలక్ష్మి దేవి అలంకరణ, 8వ రోజు మూలా నక్షత్రం సరస్వతి దేవి అలంకరణ, 9వ రోజు దుర్గాష్టమి విజయ దశమి రోజున మహిషాసుర మర్దిని దేవి రాజరాజేశ్వరి దేవి అలంకరణ లతో అలంకరించి పూజిస్తారు. మంథని పట్టణంలోని మహాలక్ష్మి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని అందంగా అలంకరించారు. తొమ్మిది రోజులపాటు జరిగే నవరాత్రి ఉత్సవాల్లో విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. ఈ నవరాత్రుల్లో మహిళలు అమ్మవారికి ఓడినించుకోవడం వల్ల ఎంతో శుభం కలుగుతుందని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం. నవరాత్రి ఉత్సవాల్లోని దసరా పండుగ చివరి రోజున అమ్మవారిని పట్టణ పురవీధుల గుండా ఊరేగిస్తారు. ప్రతి వాడలోను ఉట్టి కట్టి ఉట్టిని పగలగొడతారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజుల పాటు ఎక్కాహం నిరంతర సామూహిక భజన కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుంది. అలాగే తొమ్మిది రోజులపాటు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ప్రధాన అర్చకులు మారుపాక ప్రశాంత్ కోరారు..

# బిజినెస్

## భారీగా బంగారం కొనుగోలు చేస్తున్న చైనా

-సెప్టెంబర్‌లో 23 టన్నుల పసిడి కొనుగోలు
-మూడేళ్ల తర్వాత ఒక నెలలో ఇదే అత్యధికం
-వరుసగా 23 నెలలుగా కొనసాగుతున్న కొనుగోళ్లు
-2026లో ఇప్పటివరకు 103 టన్నుల బంగారం సొంతం
-చైనా మొత్తం పసిడి నిల్వలు 2,410 టన్నులకు చేరిక
-ఆర్థిక నిల్వలను బలోపేతం చేసుకునే దిశగా అడుగులు
-ఒకే కరెన్సీపై ఆధారపడకుండా వ్యూహాత్మక చర్యలు
-ప్రపంచ దేశాల బంగారు నిల్వల్లో చైనాకు ఐదో స్థానం



ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక నిల్వలను బలోపేతం చేసుకునే వ్యూహంలో భాగంగా చైనా బంగారం కొనుగోళ్లను భారీగా పెంచుతోంది. పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా 2026 సెప్టెంబర్‌లో ఏకంగా 23 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. 2023 సెప్టెంబర్ తర్వాత ఒక నెలలో ఇంత పెద్ద మొత్తంలో పసిడిని కొనుగోలు చేయడం ఇదే తొలిసారి. దీంతో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చిత పరిస్థితులను ఎదుర్కొనేందుకు చైనా తన బంగారు నిల్వలను పెంచుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. చైనా వరుసగా 23 నెలలుగా బంగారం కొనుగోళ్లను కొనసాగిస్తోంది. 2026లో ఇప్పటివరకు 103 టన్నుల పసిడిని తన నిల్వలకు జోడించింది. దీంతో దేశం వద్ద ఉన్న మొత్తం బంగారు నిల్వలు 2,410 టన్నులకు చేరాయి. విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటాను పెంచుకోవడం ద్వారా ఆర్థిక భద్రతను మరింత బలోపేతం చేసుకోవాలని చైనా భావిస్తోంది. ఒకే కరెన్సీపై అధికంగా ఆధారపడటం వల్ల ఎదురయ్యే ఆర్థిక సమస్యలను తగ్గించుకోవడం కూడా ఈ కొనుగోళ్ల వెనుక ప్రధాన వ్యూహంగా కనిపిస్తోంది. అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలు, కరెన్సీల విలువల్లో మార్పులు, ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో బంగారాన్ని ప్రత్యామ్నాయ ఆస్తిగా చైనా పరిగణిస్తోంది. ప్రస్తుతం ప్రపంచ దేశాల బంగారు నిల్వల పరంగా చైనా ఐదో స్థానంలో ఉంది.

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

-హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో పసిడి ధరల పెరుగుదల
-24 క్యారెట్ల బంగారంపై రూ.710 పెంపు
-10 గ్రాముల పసిడి ధర రూ.1,51,420కి చేరిక
-22 క్యారెట్ల బంగారంపై రూ.650 పెరుగుదల
-తులం బంగారం ధర రూ.1,38,800గా నమోదు
-వెండి ధరలో మాత్రం మార్పు లేదు
-కిలో వెండి ధర రూ.2.45 లక్షల వద్ద స్థిరం
-తెలుగు రాష్ట్రాల్లోనూ ఇవే ధరలు



హైదరాబాద్,
బంగారం ధరలు మరోసారి పైకి ఎగబాకాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శనివారం పసిడి ధరలు భారీగా పెరిగాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.710 పెరగడంతో రూ.1,51,420కు చేరింది. పెళ్లిళ్లు, శుభకార్యాల కోసం బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఈ పెరుగుదల భారంగా మారనుంది. అదే సమయంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర కూడా పెరిగింది. దీనిపై రూ.650 పెరగడంతో ధర రూ.1,38,800కు చేరుకుంది. స్వచ్ఛతను బట్టి బంగారం ధరల్లో తేడా ఉండటంతో కొనుగోలుదారులు ఆభరణాలు తీసుకునే ముందు తాజా ధరలను పరిశీలించడం అవసరం. మరోవైపు వెండి ధర మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. కిలో వెండి ధర రూ.2,45,000 వద్ద ఎలాంటి మార్పు లేకుండా ఉంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో నమోదైన ఈ ధరలే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోనూ వర్తించనున్నాయి. అయితే ఆభరణాల దుకాణాల్లో తుది ధరకు జీఎస్టీ, తయారీ ఛార్జీలు అదనంగా ఉండవచ్చు.

## హైదరాబాద్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ ఎలక్ట్రిక్ బైక్ విడుదల

-ఫ్లయింగ్ ఫ్లీ 'సీ6' మార్కెట్లోకి ప్రవేశం
-ఎక్స్‌షోరూమ్ ధర రూ.2.79 లక్షలు
-బ్యాటరీ కిరాయి విధానంలో రూ.2 లక్షలకే బైక్
-ఒక్కసారి ఛార్జింగ్‌తో 154 కిలోమీటర్ల ప్రయాణం
-గరిష్ఠ వేగం గంటకు 115 కిలోమీటర్లు
-అమ్మకాల కోసం హైదరాబాద్‌లో నాలుగు ఔట్‌లెట్లు ప్రారంభం



హైదరాబాద్
ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్‌కు చెందిన ఎలక్ట్రిక్ బైక్ బ్రాండ్ ఫ్లయింగ్ ఫ్లీ తన 'సీ6' మోడల్‌ను హైదరాబాద్ మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ బైక్ ఎక్స్‌షోరూమ్ ధరను రూ.2.79 లక్షలుగా నిర్ణయించింది. బ్యాటరీ కిరాయి విధానాన్ని ఎంచుకునే వినియోగదారులకు రూ.2 లక్షలకే అందుబాటులో ఉంటుందని సంస్థ వెల్లడించింది. ఫ్లయింగ్ ఫ్లీ సీ6 ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 154 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదు. గంటకు గరిష్ఠంగా 115 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లగలదు. నగర ప్రయాణాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక సాంకేతికతతో ఈ బైక్‌ను రూపొందించారు. ఈ మోడల్‌లో కార్బన్ బెల్ట్ డ్రైవ్ సిస్టమ్, కార్నరింగ్ ఏబీఎస్, కీలెస్ స్టార్ట్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయి. ఎన్ఎఫ్‌సీ టెక్నాలజీని కూడా అందించారు. ఈ ఫీచర్లు బైక్ వినియోగాన్ని మరింత సులభతరం చేయనున్నాయి. హైదరాబాద్ మార్కెట్లో ఎలక్ట్రిక్ బైక్ అమ్మకాలను విస్తరించేందుకు ఫ్లయింగ్ ఫ్లీ నాలుగు ఔట్‌లెట్లను ప్రారంభించినట్లు తెలిపింది. కొత్త మోడల్ విడుదలతో నగరంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల విభాగంలో పోటీ మరింత పెరిగే అవకాశం ఉంది.

# స్పోర్ట్స్

## వయసు పైబడినా చేవ తగ్గలే..

### 37 బంతుల్లోనే డివిలియర్స్ శతకమోత..!



: ఒకప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో ఏబీ డివిలియర్స్ ఓ సంచలనం. అప్పట్లో మేటి బౌలర్లను ఉతికేస్తూ విధ్వంసక ఆటతో అలరించిన అతడు మళ్లీ సుడిగాలి ఇన్నింగ్స్‌తో విరుచుకుపడ్డాడు. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ లో తన తుఫాన్ బ్యాటింగ్‌తో బౌలర్ల భరతం పట్టాడీ వెటరన్. ఆటకు వీడ్కోలు పలికి ఐదేళ్లు గడుస్తున్నా.. వయసు పైబడినా సరే తనలో చేవ ఏమాత్రం తగ్గలేదని నిరూపిస్తూ 37 బంతుల్లోనే మెరుపు శతకం బాదేశాడీ మాజీ మిస్టర్ 360. దాంతో.. ఈ దక్షిణాఫ్రికా లెజెండ్‌ను ఐపీఎల్ వేలంలో పేరు నమోదు చేసుకోవాలని అభిమానులు కోరుతున్నారు. దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు ఏబీ డివిలియర్స్ మరోసారి విధ్వంసం సృష్టించాడు. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో రెచ్చిపోయిన అతడు ఆస్ట్రేలియా ఛాంపియన్స్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. మైదానం నలువైపులా షాట్లతో మిస్టర్ 360 అని నిరూపించుకున్న అతడు.. కేవలం 37 బంతుల్లోనే శతకం సాధించాడు. తన పిల్లలు కళ్లారా తన ఆట చూడాలని కోరడంతోనే ఈ టోర్నమెంట్ ఆడుతున్నానని తెలిపిన ఈ దిగ్గజం క్రీజులో ఉన్నంతసేపు మెరుపు బ్యాటింగ్ చేశాడు. ఆసీస్ నిర్దేశించిన 210 పరుగుల లక్ష్యాన్ని అతడు మంచు ముక్కలా కరిగించాడు. 40 బంతుల్లో ఆరు ఫోర్లు, పదకొండు సిక్సర్లతో అతడు 111 రన్స్ చేయడంతో 15.4 ఓవర్‌లోనే విజేతగా నిలిచింది సఫారీ జట్టు. 229.11 స్ట్రయిక్ రేటుతో డబ్ల్యూసీఎల్‌లో దంచేస్తున్న డివిలియర్స్ రెండు మ్యాచుల్లోనే 181 రన్స్ కొట్టాడు. అది కూడా 229.11 స్ట్రయిక్ రేటుతో. ఒకప్పటిలా బెరుకు లేకుండా అతడు చెలరేగిన తీరు చూసిన అభిమానులు మళ్లీ ఐపీఎల్ ఆడాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఐపీఎల్ 20వ సీజన్ వేలంలో పేరు నమోదు చేసుకోవాల్సిందిగా మనోడిని కోరుతున్నారు. గతంలో విరాట్ కోహ్లీ (ఎఱతీఫ్ ఖశీష్ట్రశ్రీఱ)తో కలిసి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కు ఆడిన డివిలియర్స్ చెరగని ముద్ర వేశాడు. పదకొండు సీజన్లు (2011 నుంచి 2021) ఆర్సీబీ జెర్సీతో 156 మ్యాచుల్లో.. 4,491 రన్స్ కొట్టాడతడు. అందులో.. రెండు శతకాలు, 37 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

## రెండో టీ20లో విలన్ అతడే..

### ఆ ఇద్దరిలో ఒకరికి బంతి ఇవ్వాల్సింది..!



తొలి టీ20లో విజయోత్సాహంతో రాంచీలో దంచేసిన భారత జట్టు అలవోకగా గెలుస్తుందనుకుంటే అనూహ్యంగా కంగుతిన్నది. టాపార్డర్ మెరుపులతో 249 పరుగులు చేసినప్పటికీ బౌలర్ల పేలవ ప్రదర్శన కారణంగా ఓటమి పాలైంది. రెండో టీ20లో టీమిండియా ఓటమికి దారి తీసిన పరిస్థితులను విశ్లేషించిన మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్ (రాబఅఱశ్రీ +ఖుఝుంఝీతీ) ఒక్క ఓవర్ అంతా తారుమారు చేసిందని అన్నాడు. కుల్దీప్ యాదవ్‌కు బదులుగా మయాంక్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్‌లకు బంతి ఇచ్చి ఉంటే ఫలితం మరోలా ఉండేదని సన్నీ అభిప్రాయపడ్డాడు. ధనాధన్ ఆటకు కేరాఫైన టీ20ల్లో 250 పరుగుల లక్ష్యాన్ని వెస్టిండీస్ ఉఫ్‌మనిపించింది. రాంచీలో ఆదిలోనే మూడు కీలక వికెట్లు తీసిన మయాంక్ యాదవ్(3-36) ధాటికి కష్టాల్లో పడినా షాయ్ ఓప్(102 నాటౌట్) అసాధారణ ఆటతో మ్యాచ్‌ను లాగేసుకున్నాడు. అయితే.. ఈ మ్యాచ్‌లో అసలు విలన్ కుల్దీప్ యాదవ్ అనే చెప్పాలి. వన్డేల్లో గొప్పగా రాణించిన అతడు.. రాంచీలో మాత్రం ఒకేఒక ఓవర్‌తో టీమిండియాను ఓటమి అంచున నెట్టాడు. కెప్టెన్ హోప్‌తో కలిసి సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన షెర్ఫానే రూథర్‌ఫోర్డ్(84) వికెట్ తీసిన అతడు.. ఆ తర్వాతి ఓవర్లో మాత్రం భారతజట్టు పాలిట విలనయ్యాడని సునీల్ గవాస్కర్ అన్నాడు. 'భారీ స్కోర్ల మ్యాచ్‌లో టర్నింగ్ పాయింట్.. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ చేసిన పెద్ద పొరపాటు కుల్దీప్‌తో 17వ ఓవర్ వేయించడం. ఆ ఓవర్లో మూడు సిక్సర్లు, ఒక ఫోర్‌తో 24 రన్స్ రావడంతో విండీస్ విజయం తేలికైంది. ఆ ఓవర్ గనుక మయాంక్ యాదవ్ లేదా అర్ష్‌దీప్ సింగ్‌లతో వేయించి ఉంటే ఫలితం మరోలా ఉండేది. ఎందుకంటే.. అప్పటివరకూ మయాంక్ ఎకానమీ ఓవర్‌కు 12 ఉంది. అప్పటికీ విండీస్ విజయానికి మరిన్ని రన్స్ కావాలి. 17వ ఓవర్లో మరో వికెట్ లభించి ఉంటే.. మ్యాచ్ టీమిండియా వైపు తిరిగేది. అంతేకాదు 19వ ఓవర్లో శివం దూబేతో బౌలింగ్ చేయించడం సరైన నిర్ణయం కాదు. విండీస్ బ్యాటర్లు భారీ షాట్లు ఆడుతున్నందున అతడి బదులు ఆ ఓవర్ కుల్దీప్ వేయాల్సింది' అని గవాస్కర్ పేర్కొన్నాడు. రాంచీలో థ్రిల్లింగ్ విక్టరీతో సిరీస్‌ను 1-1తో సమం చేసింది పర్యాటక జట్టు. ఐదు టీ20ల సిరీస్‌లో కీలమైన మూడో మ్యాచ్ అక్టోబర్ 11 ఆదివారం జరుగనుంది.

## టీమిండియాతో చరిత్రాత్మక సిరీస్..

### జింబాబ్వే స్క్వాడ్ ప్రకటన..!



జింబాబ్వే మహిళల జట్టు చరిత్రాత్మక సిరీస్‌కు సిద్ధమైంది. తాజాగా వెస్టిండీస్‌పై విజయంతో ఆత్మవిశ్వాసంతో ఉన్న ఆ జట్టు మొట్టమొదటి ద్వైపాక్షిక సిరీస్ కోసం భారత్‌కు రానుంది. అక్టోబర్ రెండో వారంలో టీమిండియాతో వైట్‌బాల్ సిరీస్‌కు సమయం దగ్గరపడడంతో శనివారం సెలెక్టర్లు పటిష్టమైన స్క్వాడ్‌ను ప్రకటించారు. జోసిఫెనె కొమా కెప్టెన్‌గా 15 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు. తొలుత టీ20లు, ఆపై వన్డే సిరీస్‌లో టీమిండియాను ఆఫ్రికా జట్టు ఢీ కొట్టనుంది.వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ పోటీలకు సంయుక్త ఆతిథ్య దేశంగా ఉన్న జింబాబ్వే క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలవ్వనుంది. ఈమధ్యే బలమైన వెస్టిండీస్‌ను స్వదేశంలో మట్టికరిపించిన ఆ దేశ మహిళల జట్టు.. రెట్టించిన ఉత్సాహంతో తొలిసారిగా భారత పర్యటనకు రానుంది. టీమిండియాతో తొట్టతొలి ద్వైపాక్షిక సిరీస్ ఇదే కావడం విశేషం. ఉమెన్ ఇన్ బ్లూతో వైట్ బాల్ సిరీస్ కోసం రాబోతున్న జింబాబ్వే బృందాన్ని సెలెక్టర్లు ప్రకటించారు. జోసెఫినె కొమో కెప్టెన్‌గా 15 మందితో కూడిన స్క్వాడ్‌ను వెల్లడించారు.అక్టోబర్ 16వ తేదీ నుంచి భారత్, జింబాబ్వే మహిళా జట్ల మధ్య వైట్ బాల్(టీ20, వన్డే) సిరీస్ మొదలవ్వనుంది. అక్టోబర్ 16న తొలి టీ20, అక్టోబర్ 18న రెండోది, అక్టోబర్ 20న మూడో మ్యాచ్‌తో పొట్టి సిరీస్ ముగియనుంది. ఆపై.. అక్టోబర్ 23 నుంచి 28వ తేదీ వరకూ వన్డే సిరీస్‌లో భారత్, జింబాబ్వే తలపడనున్నాయి. ఇటీవలే హర్మన్‌ప్రీత్ కౌర్ స్థానంలో కెప్టెన్సీ చేపట్టిన స్మృతి మంధానకు ఈ సిరీస్‌తోనే స్వదేశంలో తొలి సవాల్ ఎదురవ్వనుంది.

జింబాబ్వే మహిళా స్క్వాడ్: జోసెఫినె కొమో(కెప్టెన్), బిలవ్డ్ బిజా, చిపో ముగేరి-తిరిపనో, కెలిస్ ధలోవు, మిచెల్లే మవుంగా, ఫ్రాన్సిస్కా చిపరే, ఒలిండర్ చారే, కడ్జాయి చిగోర, యశా గ్వాంజుర, నొమవెలొ సిబండా, లొరిన్ ఫిరీ, చియెడ్జ ధురురు, మొడెస్టర్ ముపచిక్వా, తెండాయ్ మకుషా, ఫ్రానే మేయర్స్.



## షార్ట్‌స్కర్ట్‌లో అదరగొడుతున్న ఆషికా రంగనాథ్.

# ‘జై హనుమాన్’లో మమితా బైజు..

## -రిషబ్ శెట్టి, రానా సరసన కీలక పాత్రలో కనిపించనుందా?



మలయాళ ముద్దుగుమ్మ మమితా బైజు టాలీవుడ్‌లోనూ మంచి క్రేజ్ సంపాదించుకుంటోంది. ‘ప్రేమలు’ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఈ భామ.. తన సహజమైన నటన, అందం, చలాకీతనంతో యువతను ఆకట్టుకుంది. దీంతో ఆమెకు ఇతర భాషల్లోనూ వరుస అవకాశాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మమితా బైజుకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ‘జై హనుమాన్’లో ఆమె కీలక పాత్రలో నటించబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దర్శకుడు ప్రశాంత్ వర్మ రూపొందించిన ‘హనుమాన్’ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. తేజ సజ్జా ప్రధాన పాత్రలో నటించిన ఈ సూపర్‌హీరో చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. దీంతో ఈ కథా ప్రపంచాన్ని మరింత విస్తరిస్తూ రూపొందిస్తున్న ‘జై హనుమాన్’పై భారీ అంచనాలు నెలకొన్నాయి.ఈ సీక్వెల్‌లో మమితా బైజు ఓ కీలక పాత్రలో కనిపించనున్నట్లు తాజాగా ప్రచారం సాగుతోంది. కథలో భావోద్వేగాలకు ప్రాధాన్యమున్న పాత్ర కోసం చిత్ర బృందం ఆమెను సంప్రదించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావల్సింది. ఇక ‘జై హనుమాన్’ చిత్రానికి సంబంధించి ఇప్పటికే పలు ఆసక్తికరమైన వార్తలు తెరపైకి వచ్చాయి. ‘కాంతార’తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న రిషబ్ శెట్టి ఈ చిత్రంలో హనుమంతుడి పాత్ర పోషించనున్నట్లు సమాచారం. అలాగే దగ్గుబాటి రానా కూడా ఓ కీలక పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మమితా బైజు కూడా సినిమాలో భాగమైతే, విభిన్నమైన నటీనటులతో కూడిన భారీ తారాగణం ఈ ప్రాజెక్ట్‌కు మరింత ఆకర్షణగా మారనుంది. పురాణ నేపథ్యం, ఆధునిక కథన శైలి, భారీ దృశ్యాలు, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమాను రూపొందించేందుకు దర్శకుడు ప్రశాంత్ వర్మ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.మమితా బైజుకు ‘ప్రేమలు’ సినిమా మంచి గుర్తింపును తీసుకొచ్చింది. ఈ చిత్రంలో ఆమె నటన, తెరపై కనిపించిన సహజత్వం యువ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో మలయాళ చిత్ర పరిశ్రమతో పాటు ఇతర భాషల్లోనూ ఆమెకు అవకాశాలు పెరుగుతున్నాయి. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తన నటనకు మరింత పదును పెట్టుకుంటున్న మమితా.. భారీ స్థాయి పాన్ ఇండియా చిత్రంలో నటిస్తే ఆమె కెరీర్‌కు మరో కీలక మలుపు కావచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ‘జై హనుమాన్’లో ఆమె పాత్రకు సంబంధించిన వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది. ‘జై హనుమాన్’ చిత్రంపై ప్రేక్షకుల్లో ఇప్పటికే ఆసక్తి నెలకొంది. ‘హనుమాన్’ సాధించిన విజయంతో సీక్వెల్‌పై అంచనాలు పెరిగాయి. ఇప్పుడు మమితా బైజు పేరు కూడా తెరపైకి రావడంతో ఈ వార్తపై సినీ అభిమానులు ఆసక్తి చూపిస్తున్నారు.

# ఇతరుల జీవితాలపై కామెంట్స్ చేయడానికి మీరెవరు..

## -మృణాల్ ఠాకూర్ సీరియస్



సినీ తారల వ్యక్తిగత జీవితాలు, దుస్తులు, రూపురేఖలపై సామాజిక మాధ్యమాల్లో విమర్శలు చేయడం ఈ మధ్యకాలంలో ఎక్కువైంది. ముఖ్యంగా హీరోయిన్లు ఎదుర్కొంటున్న బాడీ షేమింగ్, ఆన్‌లైన్ ట్రోలింగ్‌పై పలువురు సినీ ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా బాలీవుడ్ నటి, ‘సీతారామం’ ఫేమ్ మృణాల్ ఠాకూర్ కూడా ఇదే అంశంపై ఘాటుగా స్పందించారు. కత్రినా కైఫ్, కృతి సనన్‌లను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న విమర్శలను తప్పుబడుతూ, ఇతరుల వ్యక్తిగత ఎంపికలను గౌరవించాలని హితవు పలికారు.తన తాజా చిత్రం ‘పూజా మేరీ జాన్’ ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మృణాల్ ఠాకూర్ ఆన్‌లైన్ ట్రోలింగ్ గురించి మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ తమ జీవితాన్ని తమకు నచ్చిన విధంగా గడిపే హక్కు ఉంటుందని, ఇతరుల వ్యక్తిగత నిర్ణయాలను విమర్శించే అధికారం ఎవరికీ లేదని ఆమె అభిప్రాయపడ్డారు.కత్రినా కైఫ్, కృతి సనన్ వంటి నటీమణులు సినిమా రంగానికి ఎంతో సేవ చేశారని, అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. వారి విజయాలను, కష్టాన్ని మరిచిపోయి చిన్న చిన్న విషయాలపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. ప్రతి అంశంలోనూ ఇతరులను తప్పుపట్టడం మానుకోవాలని, సోషల్ మీడియాలో కొందరి ప్రవర్తన చూస్తుంటే జనాలకు పిచ్చి పట్టినట్టుగా అనిపిస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇటీవల కత్రినా కైఫ్ ఓ వేడుకలో పాల్గొన్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఆ ఫొటోల్లో ఆమె శారీరక రూపురేఖలపై కొందరు నెటిజన్లు అనుచిత వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా తల్లి అయిన తర్వాత శరీరంలో సహజంగా వచ్చే మార్పులను కూడా కొందరు విమర్శించడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఒక మహిళ శరీరంలో వచ్చే మార్పుల ఆధారంగా ఆమెను అంచనా వేయడం, బహిరంగంగా అవమానించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు ఈ ఘటనతో మరోసారి తెరపైకి వచ్చాయి. మరోవైపు, నటి కృతి సనన్ కూడా ఓ ప్రకటనలో ధరించిన దుస్తుల కారణంగా విమర్శలు ఎదుర్కొన్నారు. రక్షాబంధన్ సందర్భంగా విడుదలైన ఓ నగల ప్రకటనలో ఆమె ధరించిన దుస్తులపై కొందరు నెటిజన్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఆ దుస్తులు పండుగ సందర్భానికి తగినవి కావంటూ విమర్శలు రావడంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. ఈ వివాదం నేపథ్యంలో సదరు ప్రకటనను తొలగించారు.. తన ఉద్దేశం ఎవరి మనోభావాలను దెబ్బతీయడం కాదని కృతి సనన్ వివరణ ఇచ్చింది. కాగా, సామాజిక మాధ్యమాల్లో మహిళలతో పాటు పురుషులు కూడా ఇలాంటి విమర్శలను ఎదుర్కొంటున్నారని మృణాల్ ఠాకూర్ అభిప్రాయపడ్డారు. అయితే మహిళల దుస్తులు, శరీరాకృతి, వ్యక్తిగత నిర్ణయాలపై తరచూ అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం ఆందోళన కలిగిస్తుంది.



# అవన్నీ టైంపాస్ ముచ్చట్లు!

సోషల్‌మీడియాలో తన పారితోషికం గురించి వస్తున్న రూమర్స్‌పై కథానాయిక శ్రీనిధి శెట్టి స్పందించింది. ఒక్కో సినిమాకు తాను 8కోట్ల వరకు పారితోషికం అందుకుంటున్నాననే ప్రచారం జరుగుతున్నదని, అందులో నిజంలేదని స్పష్టం చేసింది. ‘నేను చేసిన సినిమాలే చాలా తక్కువ. అలాంటప్పుడు అంత పెద్ద మొత్తంలో డబ్బులు ఎవరిస్తారు? ఎవరో కొందరు టైంపాస్ కోసం ఇలాంటి రూమర్స్‌ను వ్యాప్తి చేస్తుంటారు. వాటిని అస్సలు పట్టించుకోవద్దు’ అని శ్రీనిధిశెట్టి వివరణ ఇచ్చింది.ఒకవేళ డబ్బు తనకు ప్రధానమైతే ఇప్పటికే ఓ ముప్పై చిత్రాల్ని అంగీకరించేదాన్నని, కెరీర్ ఆరంభం నుంచి మంచి కథలకే ప్రాధాన్యం ఇస్తూ సినిమాల్ని ఎంపిక చేసుంటున్నానని ఈ భామ తెలిపింది. ‘కేజీఎఫ్’ ఫ్రాంఛైజీ చిత్రాలతో దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు చేరువైంది శ్రీనిధి శెట్టి. ఆ తర్వాత తెలుగులో హిట్-3, తెలుసు కదా వంటి చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం ఈ కన్నడ సొగసరి వెంకటేష్‌తో కలిసి ‘ఆదర్శ కుటుంబం’ చిత్రంలో నటించింది. త్రివిక్రమ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది.

# ‘దృశ్యం 3’ బాక్సాఫీస్ సునామీ..



బాలీవుడ్ స్టార్ హీరో అజయ్ దేవగన్ నటించిన సంచలన ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ‘దృశ్యం 3: ది కన్‌క్లూజన్’ బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తోంది. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ సినిమా, కేవలం 8 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 400 కోట్ల మార్క్‌ను దాటేసింది. రెండో శుక్రవారం రోజే భారత్‌లో రూ. 14.50 కోట్లు రాబట్టడంతో, ప్రపంచవ్యాప్త గ్రాస్ కలెక్షన్లు రూ. 407 కోట్లకు చేరుకున్నాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, దీనితో మన దేశంలోనే సినిమా మొత్తం గ్రాస్ కలెక్షన్లు రూ. 312 కోట్లకు, నెట్ కలెక్షన్లు రూ. 260 కోట్లకు చేరాయి. ఇక విదేశీ మార్కెట్లలో (ఓవర్సీస్) శుక్రవారం నాటికి మరో రూ. 6 కోట్లు రావడంతో, అంతర్జాతీయ వసూళ్లు రూ. 95 కోట్లకు పెరిగాయి.విడుదలకు ముందే అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారానే రూ. 27 కోట్లు రాబట్టిన ఈ చిత్రం, అజయ్ దేవగన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్‌గా నిలిచింది. ఇక ఫస్ట్ వీకెండ్‌లో శనివారం రూ. 53.50 కోట్లు, ఆదివారం రూ. 61 కోట్లతో ఊహించని వసూళ్లు సాధించింది. తొలి వారం ముగిసేసరికి ఇండియాలోనే రూ. 245.50 కోట్ల నెట్ కలెక్షన్లను సొంతం చేసుకుంది. వీకెండ్స్ తర్వాత వర్కింగ్ డేస్‌లో కూడా కలెక్షన్లు తగ్గకపోవడం విశేషం. అజయ్ దేవగన్ కెరీర్‌లో ఇప్పటివరకు అత్యధిక వసూళ్లు సాధించిన ‘తానాజి: ది అన్‌సంగ్ వారియర్’ (2020) చిత్రం డొమెస్టిక్ నెట్ కలెక్షన్ రూ. 279.59 కోట్లుగా ఉంది. ప్రస్తుతం ‘దృశ్యం 3’ నెట్ కలెక్షన్ రూ. 260 కోట్లకు చేరడంతో, ఆ రికార్డును అధిగమించడానికి కొద్ది దూరంలోనే ఉంది. సినిమా కలెక్షన్లు చూస్తుంటే త్వరలోనే ‘తానాజి’ రికార్డు బద్దలవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇక అభిషేక్ పాఠక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో టబు, ప్రకాష్ రాజ్, జైదీప్ అహ్లావత్ మరియు శ్రియా సరన్ ప్రధాన తారాగణంగా నటించారు. స్టార్ స్టూడియో 18 మరియు పనోరమ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి.

Printer. Publisher and owned by Dr k Soumya, and printed it kalanjali offset printers, shop no.23, sowjanya complex, N.K road , Srinivas Nagar, nandyal-518501 shop no 7, Sai revenue complex, mro office complex, nandyal town -518501 nandyal district (AP) editor: Dr k Sowmya. Email: editor@dream Times.in, editor@dream Times.co.in, cell:8500066609,RNI NO:APTEL 2021/81831